WANTED
స్టాఫ్ రిపోర్టర్లు & విలేకర్లు కావలెను
చిత్తూరు, తిరుపతి, నెల్లూరు జిల్లాలు ప్రధాన కేంద్రంగా వెలువడుతున్న
స్వర్ణసాగరం దినపత్రికలో
పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు
జిల్లా కేంద్రాలలో స్టాఫ్ & రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణాలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం, అర్హతను భట్టి ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి : 94403 52036, 9949329705

మా కలం - సామాన్యుడి బలం

# స్వర్ణసాగరం

www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 222 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | గురువారం 7 ఆగస్టు 2025 | వెల : 2-00

## యువత నైపుణ్యాలు పెంచుకోవాలి


### గ్రీన్ ఎనర్జీతో స్వగ్రామంలోనే ఉద్యోగం




- పునరుత్పాదక ఇంధన పరిశ్రమలు వస్తున్నాయ్
- క్లస్టర్లవారీగా పెట్టుబడులను ఆకర్షిస్తున్నాం
- సెప్టెంబరు 1న నైపుణ్యం పోర్టల్ ప్రారంభిస్తాం
- ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యం
- గ్రీన్ ఎనర్జీ నైపుణ్య సదస్సులో మంత్రి లోకేశ్

స్వర్ణసాగరం అమరావతి

గ్రీన్ ఎనర్జీ రంగం ద్వారా యువతకు సొంత గ్రామాల్లోనే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఈ రంగంలో విస్తృతమైన ఉపాధి అవకాశాలున్నాయని చెప్పారు. అందుకే పవన, సౌర, రెన్యూవబుల్, పంప్డ్ స్టోరేజ్, సీబీజీ ప్రాజెక్టులపై ఎక్కువ దృష్టి సారించామన్నారు. 'గ్రీన్ ఎనర్జీ ఫ్యూచర్– సౌర, పవన విద్యుత్‌లో ఆంధ్రప్రదేశ్ నైపుణ్య కేంద్రం' - మిగతా 2లో



## ఇండియా కూటమి ఐక్యంగా ఉంది

- ఎస్ఐఆర్‌పై ఉభయ సభల్లో చర్చించాలి
- పార్లమెంట్‌లో ఎస్ఐఆర్ గురించి చర్చించాలి
- ఈ విషయంలో ఇండియా కూటమి పార్టీలు అన్నీ ఐక్యంగా ఉన్నాయ్
- "ఇండియా కూటమి పార్టీలు– బిహార్‌లో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్‌పై పార్లమెంట్‌లో చర్చను కోరుకుంటున్నాయి.
- కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే

చేనేతల మగ్గాలు, పవర్‌లూమ్స్‌కు

## ఉచిత విద్యుత్



- సెలూన్లకు 200 యూనిట్ల వరకు ఫ్రీ
- నేటి నుంచే నేతన్నకు ఉచిత కరెంటు అమలు
- ఒక్కో కుటుంబానికి నెలకు 200 యూనిట్లు,
- మర మగ్గాలకు 500 యూనిట్ల వరకూ ఉచితం
- పథకం అమలుకు రూ.189.62 కోట్లు
- జీఎస్టీ భారం 15కోట్లు భరించనున్న ప్రభుత్వం
- త్రిఫ్ట్ ఫండ్ కింద ఏడాదికి 5 కోట్లు విడుదల
- చేనేత దినోత్సవం సందర్భంగా 3 పథకాలకు శ్రీకారం




### సెప్టెంబరు 1 నుంచి రిజిస్టర్డ్ పోస్ట్‌కు గుడ్‌బై

- ఈ నిర్ణయంతో ఎవరికి లాభం? ఎవరికి నష్టం?
- 'రిజిస్టర్డ్ పోస్ట్'కు గుడ్‌బై చెప్పనున్న తపాలాశాఖ
- సెప్టెంబరు 1 నుంచి చరిత్ర పుటల్లోకి రిజిస్టర్డ్ పోస్ట్ సర్వీస్


6



### దేశ అభివృద్ధికి మార్గదర్శిగా కర్తవ్య భవన్

- కర్తవ్య భవన్‌ను ప్రారంభించిన నరేంద్ర మోదీ
- గత గత 11 ఏళ్లల్లో పారదర్శకత, సున్నితమైన ప్రజా కేంద్రీకృతమైన పాలనా నమూనాను భారత్ చూసింది
- 'కర్తవ్య భవన్ దేశ అభివృద్ధికి మార్గదర్శిగా ఉండబోతుంది
- దేశానికి కీలకమైన నిర్ణయాలు ఇక్కడ నుంచే తీసుకోబడతాయి
- ఈ భవనాల ద్వారా దేశాన్ని పేదరికం నుంచి విముక్తి చేయడంలో ఓ సాధనంగా ఉపయోగపడతాయి
- వికసిత భారత్ కూడా సాకారం చేస్తుంది. కర్తవ్య అంటే కేవలం భవనం కాదు

## సింగపూర్ మంత్రులను బెదిరించారు




### వారిపై కేసులు పెడతామన్నారు.. జగన్ చేసిన నష్టం పూడ్చలేనిది
### క్యాబినెట్ భేటీలో సీఎం ఆగ్రహం

- ఆ దేశ ప్రతిష్ఠను దెబ్బతీసేలా వ్యవహరించారు
- దీంతో వారు సీరియస్‌గా తీసుకున్నారు
- దీనివల్లే అమరావతి పనుల్లో నేరుగా భాగస్వాములయ్యేందుకు విముఖత
- సీడ్ క్యాపిటల్‌లో పెట్టుబడులకూ అనాసక్తి
- కావాలంటే ప్రపంచబ్యాంకు ద్వారా సాయం చేస్తామంటున్నారు
- అయినా విశాఖ సదస్సుకు వచ్చేందుకు ఒప్పించాం
- ఆ దేశంతో సంబంధాల పునరుద్ధరణకు కసరత్తు
- నలుగురేసి మంత్రులతో బృందాలను పంపుతాం: సీఎం

స్వర్ణసాగరం అమరావతి

సింగపూర్‌తో దెబ్బతిన్న సంబంధాలను పునరుద్ధరించుకోవడంలో భాగంగా క్యాబినెట్ మంత్రులను నలుగురైదుగురు చొప్పున బృందాలుగా సింగపూర్‌కు పంపాలని నిర్ణయించాం. సింగపూర్ ప్రభుత్వం కూడా మంత్రులను పంపాలని కోరింది. వైసీపీ నేతలు రోజురోజుకూ వికృతంగా ప్రవర్తిస్తున్నారు. మహిళలను బూతులు తిట్టడం, అసభ్యంగా వ్యవహరించడం వంటివి చేస్తున్నారు. వీటిని తిప్పికొట్టడంలో మంత్రులు ముందుండాలి. వైసీపీ హయాంలో నాటి ముఖ్యమంత్రి జగన్ సింగపూర్ ప్రభుత్వ ప్రతిష్ఠను దెబ్బతీసేలా వ్యవహరించడం, సింగపూర్ మంత్రులపైనే కేసులు పెడతామని బెదిరించడం వంటి చర్యలను ఆ దేశ ప్రభుత్వ పెద్దలు సీరియస్‌గా తీసుకున్నారని సీఎం - మిగతా 2లో



## జీవీఎంసీ ఎన్నికల్లో స్తతా చాటిన కూటమి

- మేయర్, డిప్యూటీ మేయర్ పీఠాలను ఇప్పటికే కూటమిలోని పార్టీలు కైవసం చేసుకున్నాయి.
- స్టాండింగ్ కమిటీ ఎన్నికల ఫలితాల్లో సైతం మెజార్టీ స్థానాలు కూటమిలోని పార్టీ అభ్యర్థులకే దక్కాయి.
- మొత్తం 10 స్థానాల్లో తొమ్మిది కూటమి.. కేవలం ఒక్క స్థానం మాత్రం వైసీపీకి దక్కింది.

2

## ఓటమి భయంతోనే అరాచకాలు

- అధికారాన్ని అడ్డుపెట్టుకుని అడ్డదారుల్లో గెలవాలనే ప్రయత్నాన్ని కూటమి నేతలు చేస్తున్నారు
- 'వ్యవస్థలను అడ్డం పెట్టుకుని అధికార దుర్వినియోగానికి పాల్పడడం దారుణం
- ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగితే తమకు ఓటమి తప్పదన్న సంగతి అర్థమై ఇలా కూటమి నేతలు భయోత్పాతం సృష్టిస్తున్నారు.
- వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి



స్వర్ణసాగరం వైఎస్సార్ జిల్లా,

తన సొంత నియోజకవర్గం పులివెందులలో గత రెండ్రోజులుగా జరిగిన పరిణామాలపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆరా తీశారు. టీడీపీ శ్రేణుల మూక దాడిలో గాయపడిన నలుగురిని బుధవారం సాయంత్రం ఆయన ఫోన్ ద్వారా పరామర్శించారు. ఈ క్రమంలో చోటు చేసుకున్న అరాచ ఘటనలను తీవ్రంగా ఖండించారాయన. అధికారాన్ని అడ్డుపెట్టుకుని అడ్డదారుల్లో గెలవాలనే ప్రయత్నాన్ని కూటమి నేతలు చేస్తున్నారని, దీనిని బలంగా తిప్పికొడదామని వైఎస్ జగన్ ఈ సందర్భంగా బాధితులకు సూచించారు. "వ్యవస్థలను అడ్డం పెట్టుకుని అధికార దుర్వినియోగానికి పాల్పడడం దారుణం. - మిగతా 2లో

# యువత నైపుణ్యాలు పెంచుకోవాలి

-మొదటిపేజీ తరువాయి

పేరుతో ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ, స్వనీతి ఇనీషియేటివ్ అనే ప్రైవేటు సంస్థ సంయుక్తంగా బుధవారం విజయవాడలో సదస్సు నిర్వహించాయి. ఇందులో మరో మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో కలిసి లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మారుతున్న కాలానికి అనుగుణంగా యువత నైపుణ్యాలు పెంచుకోవాలన్నారు. అభివృద్ధి వికేంద్రీకరణ ప్రభుత్వ లక్ష్యమని, ఇందుకోసం రాష్ట్రంలో క్లస్టర్ల వారీగా పెట్టుబడులు ఆకర్షిస్తున్నామన్నారు. ప్రతి వంద కిలోమీటర్లకు ఒక క్లస్టర్ ఏర్పాటుచేసి ఆయా రంగాల్లో టాప్-20 కంపెనీలను తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నారు. పునరుత్పాదక ఇంధన రంగంలో అనేక పరిశ్రమలు రాష్ట్రానికి వస్తున్నాయని తెలిపారు. నైపుణ్యం గల యువతను ప్రైవేటు సంస్థలతో అనుసంధానం చేయాల్సిన అవసరం ఉందన్నారు. సెప్టెంబరు 1న నైపుణ్యం పోర్టల్‌ను ప్రారంభిస్తున్నామని వెల్లడించారు. సుజ్లాన్ అనే సంస్థ ఇప్పటికే రాష్ట్రంలో రెండు నైపుణ్య శిక్షణ కేంద్రాలు ఏర్పాటుచేసిందని తెలిపారు. ఐదేళ్లలో 20 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించాలనేది తమ లక్ష్యమన్నారు. గ్రీన్ ఎనర్జీ రంగంలో కూడా స్థానికంగానే మహిళలకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు.




**160 గిగావాట్ల లక్ష్యంతో గ్రీన్ ఎనర్జీ పాలసీ**

పునరుత్పాదక విద్యుత్ 160 గిగావాట్లు లక్ష్యంగా గ్రీన్ ఎనర్జీ పాలసీ అమలుచేస్తున్నామని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. గత ప్రభుత్వం చేసిన దాడుల వల్ల రాష్ట్రానికి పెట్టుబడిదారులు రాలేదని, కూటమి ప్రభుత్వం వచ్చాక కూడా రావడానికి వెనుకాడారని చెప్పారు. గుజరాత్‌లో సీఎం చంద్రబాబు ఇచ్చిన ప్రజెంటేషన్ చూశాక పెట్టుబడులు రావడం ప్రారంభమైందన్నారు. గ్రీన్ ఎనర్జీ రంగంలో ఇప్పటివరకూ ఎంవోయూలు చేసుకున్నామని, ఇకనుంచి ప్రాజెక్టులను గ్రౌండింగ్ చేస్తామని చెప్పారు. 2029 నాటికి అన్ని ప్రాజెక్టులు వినియోగంలోకి వస్తాయన్నారు. ఈ ప్రాజెక్టుల అమలుకు నైపుణ్యం కలిగిన యువత కోసం నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా శిక్షణ ఇప్పిస్తామన్నారు. అయితే సదస్సుకు 250 సంస్థలు వస్తాయని ముందురోజు ప్రకటించారు. సదస్సులో మాత్రం చాలా తక్కువ కంపెనీలే పాల్గొన్నాయి. ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్ తప్ప అధికారులెవరూ సదస్సులో కనపడకపోవడం చర్చనీయాంశమైంది. గ్రీన్ ఎనర్జీ సదస్సులో నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్ బూరుగుపల్లి శేషారావు, నెడ్‌క్యాప్ వైస్ చైర్మన్ కమలాకర్‌బాబు, స్వనీతి ఇనిషియేటివ్ సీఈవో రిత్వికా భట్టాచార్య పాల్గొన్నారు.

# సింగపూర్ మంత్రులను బెదిరించారు

-మొదటిపేజీ తరువాయి

చంద్రబాబు తెలిపారు. తన సారథ్యంలోని మంత్రులు, అధికారుల బృందం ఇటీవల సింగపూర్‌లో పర్యటించిన తాలూకు విశేషాలను బుధవారం రాష్ట్ర సచివాలయంలో జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఆయన పంచుకున్నారు. పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'జగన్ చేసిన నష్టం పూడ్చలేని విధంగా ఉంది. ఈ కారణంగా సింగపూర్ వారు నేరుగా రాజధాని అమరావతి పనుల్లో భాగస్వాములయ్యేందుకు విముఖత చూపుతున్నారు. నా పర్యటన ద్వారా వారితో సంబంధాలను కొంత వరకు గాడిలో పెట్టగలిగాం. కానీ రాజధాని సీడ్ క్యాపిటల్‌లో పెట్టుబడులకు గానీ, కంపెనీలను తీసుకొచ్చేందుకు గానీ వారు ఇష్టపడడం లేదు. అవసరమైతే ప్రపంచబ్యాంకు ద్వారా సహకారం అందిస్తామని చెబుతున్నారు. అయినా విశాఖపట్నంలో నవంబరులో జరిగే బిజినెస్ సమ్మిట్‌కు హాజరయ్యేందుకు సింగపూర్‌ను ఎట్టకేలకు ఒప్పించగలిగాం' అని చెప్పారు.

**క్రిమినల్స్‌తో రాజకీయాలు కలుషితం**

'క్రిమినల్స్ చాలా తెలివిమీరిపోతున్నారు. రాజకీయాల్లోకి ప్రవేశించి కలుషితం చేస్తున్నారు. ఈ పరిణామాలను దీటుగా ఎదుర్కొనేందుకు రాజకీయాల్లో ఉండే ప్రతి ఒక్కరూ ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ప్రత్యర్థులకు చెక్ పెట్టాల్సిన అవసరం ఉందని, పోలీసులు కూడా క్రిమినల్స్‌కు దీటుగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది' అని సీఎం అన్నారు. వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాలను తిప్పికొట్టడంలో మంత్రులు ఎక్కువ దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ఏడాది గడిచిపోతున్నా చాలా మంది మంత్రులు ఇంకా యాక్టివ్ కావడం లేదని.. అలాంటి వారు స్పీడ్ పెంచాలని సూచించారు. చాలా మంది ఏడాది కాలంలో మంచి పనితీరు కనబరిచారని, ఇకపై మరింత దూకుడు చూపాల్సి ఉందన్నారు. మంత్రులందరూ తమ తమ శాఖలకు సంబంధించిన ప్రాజెక్టు రిపోర్టులు తయారు చేసుకుని వాటిని పూర్తి చేసేందుకు నిర్ణీత గడువు పెట్టుకుని పనిచేయాలని చెప్పారు. ఈ ప్రాజెక్టుల పూర్తికి అవసరమైతే వయబిలిటీ గ్యాప్ ఫండ్‌ను సమకూర్చడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. వచ్చే క్యాబినెట్ సమావేశం నుంచి ఒకరిద్దరు మంత్రులను వారి వారి శాఖల్లో పురోగతిపై మాట్లాడాలించాలని నిర్ణయించినట్లు తెలిపారు. దీనికి సిద్ధమై రావాలని వారికి సూచించారు.




**పార్టీ అడిగి ఫొటోలు దిగుతామా?**

లిక్కర్ స్కాం నిందితుడు వెంకటేశ్ నాయుడు సీఎం చంద్రబాబుతో దిగిన ఫొటోలను చూపి వైసీపీ చేస్తున్న దుష్ప్రచారం కూడా క్యాబినెట్ సమావేశంలో చర్చకు వచ్చింది. ఎవరెవరో వచ్చి ఫొటోలు దిగుతుంటారని వారిని నీవు ఏ పార్టీ అని అడిగి ఫొటోలు దిగలేం కదా అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. వెంకటేశ్‌నాయుడు నంద్యాలకు చెందిన వాడు కావడంతో అక్కడి మంత్రులు బీసీ జనార్దన్‌రెడ్డి, ఎన్ఎండీ ఫరూక్‌తో కూడా ఫొటోలు దిగి ఉంటారని ఆయన అనగా.. వారిద్దరూ స్పందించారు. స్థానికంగా తమకు ఎవరు ఏ పార్టీవారో కాస్త అవగాహన ఉంటుందని, తమ పార్టీ కాని వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ దగ్గరకు రానివ్వమని, వెంకటేశ్‌నాయుడితో తాము ఫొటోలు దిగలేదని స్పష్టంచేశారు. ఫొటోల విషయంలో తనతోపాటు మంత్రులు అప్రమత్తంగా ఉండాల్సిన అంశాన్ని ఈ ఉదంతం స్పష్టం చేస్తోందని సీఎం అన్నారు. వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు కూడా చర్చకు వచ్చింది. సుప్రీంకోర్టులో సీబీఐ కేసు విచారణ ముగిసిందని చెప్పడంపై క్షేత్రస్థాయిలో ఎలాంటి చర్చ నడుస్తోందని సీఎం మంత్రులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాల పునర్విభజన అంశాలపై ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘం నెల రోజుల్లో తమ నివేదికను ఇవ్వాలని సీఎం ఆదేశించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని అమలు చేయడం వల్ల ఆటో కార్మికులపై ప్రభావం పడుతుందని.. వారితో చర్చించి వారికి చేయూత ఇవ్వాల్సిన అవసరం ఉందని మంత్రి నాదెండ్ల మనోహర్ క్యాబినెట్ దృష్టికి తీసుకురాగా తప్పకుండా చేద్దామని సీఎం హామీ ఇచ్చారు. 2014-19కి సంబంధించిన ఉపాధి హామీ పెండింగ్ బిల్లులను కేంద్రంతో మాట్లాడి ఎట్టకేలకు కొలిక్కి తీసుకొచ్చామని, ఆగస్టు 25లోపు వీటన్నింటినీ చెల్లించాలని, ఈ మేరకు మంత్రులు బాధ్యత తీసుకోవాలని సీఎం అన్నారు. కల్లుగీత కార్మికులకు కేటాయించిన బార్లను వారికే దక్కేలా చూడాలని, బినామీల ప్రమేయం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

**నెలాఖరు లేదా సెప్టెంబరు మొదటివారంలో అసెంబ్లీ**

క్యాబినెట్ సమావేశానికి ముందు సీఎం నివాసంలో మంత్రులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై చర్చ జరిగింది. ఈ నెల 15 వరకు ఏకబిగిన కార్యక్రమాలు ఉన్నాయని, ఆ తర్వాత సమావేశాలు పెడితే బాగుంటుందని పలు వురు మంత్రులు సూచించారు. దీంతో సభా వ్యవహారాల మంత్రి పయ్యావుల కేశవ్ ఈ నెలాఖరులో లేదా సెప్టెంబరు మొదటివారంలో అసెంబ్లీ సమావేశాలు నిర్వహించేలా రెండు ప్రతిపాదనలను సీఎంకు, లోకేశ్‌కు సమర్పించారు. ముఖ్యమంత్రి నిర్ణయం మేరకు తేదీ ఖరారు కానుంది.

# చేనేతల మగ్గాలు, పవర్‌లూమ్స్‌కు ఉచిత విద్యుత్



-మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలోని చేనేత కుటుంబాలకు కూటమి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఈ నెల 7 నుంచి నేతన్నలకు ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేయనుంది. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ప్రతి చేనేత కార్మికుడి కుటుంబానికి నెలకు 200 యూనిట్లు, మరమగ్గాలకు 500 యూనిట్ల వరకూ విద్యుత్తును ఉచితంగా అందించనుంది. ఈ పథకం ద్వారా ఒక్కో చేనేత కార్మికుడి కుటుంబానికి నెలకు రూ.1,233 చొప్పున ఏటా రూ.14,956, మర మగ్గాలపై ఆధారపడిన కుటుంబాలకు నెలకు రూ.2,717 చొప్పున ఏటా రూ.32,604 మేర లబ్ధి చేకూరనుంది. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఈ నెల 7 నుంచి ఈ పథకాన్ని అమలు చేయడానికి ప్రభుత్వం రూ.189.62 కోట్లు కేటాయించింది. మరోవైపు చేనేత కార్మికులకు భారంగా మారిన జీఎస్టీని ప్రభుత్వమే పూర్తిగా భరించనుంది. 2017 నుంచి చేనేత వస్త్రాలపై కేంద్రం 5శాతం జీఎస్టీ వసూలు చేస్తోంది. దీనిపై చేనేత వర్గాలు పలుమార్లు వినతులిచ్చినా ఫలితం కనిపించలేదు. దీంతో ఆ భారం భరిస్తామని ఎన్నికల ముందు చంద్రబాబు హామీ ఇచ్చారు. ఈ మేరకు ఏటా రూ.15 కోట్లు భరించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఇక మూడో పథకం త్రిఫ్ట్ ఫండ్ కింద ఏడాదికి రూ.5కోట్ల చొప్పున విడుదల చేయనుంది. చేనేత కార్మికుల సంక్షేమానికి సీఎం చంద్రబాబు తీసుకున్న నిర్ణయాల పట్ల చేనేత, జౌళిశాఖ మంత్రి ఎస్. సవిత హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ గురువారం జాతీయ చేనేత దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు.

**నేడు మంగళగిరి 'వీవర్ శాల'కు సీఎం**

గుంటూరు జిల్లా మంగళగిరిలో జరిగే 11వ జాతీయ చేనేత దినోత్సవంలో సీఎం చంద్రబాబు పాల్గొంటారు. మంత్రి లోకేశ్ సహకారంతో గతంలో ఏర్పాటైన 'వీవర్ శాల' (మంగళగిరి హ్యాండ్లూమ్ డెవల్‌పమెంట్ సెంటర్)ను ఆయన సందర్శిస్తారు. అక్కడున్న మగ్గాలు, చేనేత వస్త్రాలను పరిశీలించి, మార్కెటింగ్ అవకాశాలపై చేనేత కళాకారులతో సంభాషిస్తారు. అనంతరం చేనేత ఉత్పత్తులతో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలిస్తారు. నేతన్నల కుటుంబాలతో ముఖాముఖి మాట్లాడతారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రజా వేదిక సభలో చంద్రబాబు ప్రసంగిచనున్నారు. కాగా, మంగళగిరిలో జరిగే కార్యక్రమంలో మంత్రి లోకేశ్ పాల్గొనే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

## ఓటమి భయంతోనే అరాచకాలు

-మొదటిపేజీ తరువాయి

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగితే తమకు ఓటమి తప్పదన్న సంగతి అర్థమై ఇలా కూటమి నేతలు భయోత్పాతం సృష్టిస్తున్నారు. ఈ అనైతిక కార్యక్రమాలన్నీ ప్రజలు గమనిస్తున్నారు. జెడ్పీటీసీ ఎన్నికల్లో టీడీపీకి తగిన బుద్ధి చెబుతారు" అని జగన్ బాధితులతో అన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులంతా ధైర్యంగా ఉండాలని, పార్టీ అందరికీ అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నిక నేపథ్యంలో టీడీపీ గూండాలు బరి తెగించారు. పోలీసులు చూస్తుండగానే.. ఎమ్మెల్సీ, వైఎస్సార్సీపీ బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ యాదవ్‌పై దాడికి దిగారు. ఈ దాడిలో మరో నేత వేల్పుల రాము కూడా తీవ్రంగా గాయపడ్డారు. దీంతో ఇద్దరినీ ఆస్పత్రికి తరలించారు. ఇప్పటికే ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి సహా పలువురు పార్టీ నేతలు బాధితుల్ని పరామర్శించి సంఘీభావం తెలిపారు. ఈ ఇద్దరితో పాటు టీడీపీ నేత బీటెక్ రవి అనుచరుల దాడిలో గాయపడ్డ సురేష్ రెడ్డి, అమరేశ్వర్ రెడ్డిలతోనూ వైఎస్ జగన్ ఫోన్‌లో మాట్లాడి ధైర్యం చెప్పారు.

## జీవీఎంసీ ఎన్నికల్లో సత్తా చాటిన కూటమి

విశాఖపట్నం

విశాఖపట్నం మహా నగర పాలక సంస్థ (జీవీఎంసీ) మేయర్, డిప్యూటీ మేయర్ పీఠాలను ఇప్పటికే కూటమిలోని పార్టీలు కైవసం చేసుకున్నాయి. బుధవారం తాజాగా జరిగిన స్టాండింగ్ కమిటీ ఎన్నికల ఫలితాల్లో సైతం మెజార్టీ స్థానాలు కూటమిలోని పార్టీ అభ్యర్థులకే దక్కాయి. మొత్తం 10 స్థానాల్లో తొమ్మిది కూటమి.. కేవలం ఒక్క స్థానం మాత్రం వైసీపీకి దక్కింది. అంటే 8 స్థానాల్లో టీడీపీ, ఒక్క స్థానంలో బీజేపీ అభ్యర్థులు విజయం సాధించారు. వైసీపీ అతి కష్టం మీద ఈ సీటును గెలుచుకుందని తెలుస్తోంది. ఇక ఈ జీవీఎంసీ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ జరిగిందని వైసీపీ వర్గాలు ఆరోపిస్తున్నాయి. అయితే గతేడాది స్టాండింగ్ కమిటీ ఎన్నికలలో కూటమి క్లీన్ స్వీప్ చేసిన సంగతి తెలిసిందే. కానీ ఈ సారి మాత్రం కూటమి తొమ్మిది స్థానాలను కైవసం చేసుకుంది. ఈ రోజు ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 2.00 వరకు ఈ ఓటింగ్ ప్రక్రియ జరిగింది. ఈ ఎన్నికల్లో మొత్తం 92 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. అయితే ఈ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ జరిగినట్లు తెలుస్తుంది. అందుకే వైసీపీ ఘన విజయం సాధించిందనే వాదన వినిపిస్తోంది. ఎందుకంటే.. గతేడాది జరిగిన ఇవే ఎన్నికల్లో 10కి 10 స్థానాలు కూటమిలోని పార్టీలు గెలుచుకున్నాయి. కానీ ఈ సారి ఒక స్థానాన్ని కూటమి కోల్పోయింది. ఇక ఈ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు గెలుపొందడంతో కార్పొరేషన్ కార్యాలయం వద్ద పండగ వాతావరణం నెలకొంది. అలాగే ఒక్క స్థానాన్ని ఎందుకు కోల్పోయామనే అంశంపై సైతం సమీక్షించు కుంటామని కూటమిలోని పార్టీల నేతలు పేర్కొన్నారు. దీంతో జీవీఎంసీలో కూటమి పార్టీల ఆధిపత్యం కొనసాగుతున్నట్లు అయింది.

## పీఎల్ఆర్ ఫండ్స్ బదిలీ సంగతేంటి

-మొదటిపేజీ తరువాయి

డి కార్ట్ ద్వారా పీఎల్ఆర్ ప్రాజెక్ట్స్ ఖాతాలోకి రూ.5 కోట్లు బదిలీ అయ్యాయి. ఈ విషయాన్ని మిథున్‌రెడ్డి రిమాండ్ రిపోర్టులో సిట్ పేర్కొంది. ఇవి లిక్కర్ ముడుపులేననేందుకు ఆధారాలు సేకరించిన దర్యాప్తు అధికారులు.. ఆ లావాదేవీల గురించి పీఎల్ఆర్ ఎండీ, ఈడీలను అడిగారు. ప్రాజెక్టుకు వచ్చే పోయే నిధులపై ఆరా తీశారు. అయితే ఈ వివరాలేవీ తమకు తెలియవని వారిద్దరూ స్పష్టం చేసినట్లు తెలిసింది. మరోవైపు మిథున్‌రెడ్డి వ్యక్తిగత సహాయకుడిని కూడా సిట్ ప్రశ్నించి పలు కీలక వివరాలు రాబట్టినట్లు తెలుస్తోంది. మద్యం కుంభకోణంలో కీలక పాత్ర పోషించిన మిథున్‌రెడ్డి(ఏ-4) అరెస్టయి రాజమహేంద్రవరం జైల్లో ఉన్న సంగతి తెలిసిందే.

## అమరావతిలో పెరిగిన రియల్ ఎస్టేట్

విజయవాడ



అమరావతి రాజధానినిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. చాలా రకాల ప్రాజెక్టుల పనులు ప్రారంభం అయ్యాయి. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు సైతం తమకు కేటాయించిన స్థలాల్లో నిర్మాణాలు ప్రారంభించేందుకు సిద్ధపడుతున్నాయి. మరోవైపు ప్రైవేటు కంపెనీలు సైతం తమ నిర్మాణ పనులు ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నాయి. అదే సమయంలో కేంద్ర ప్రభుత్వం సైతం పార్లమెంటులో చట్టం చేసేందుకు సిద్ధపడుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో అమరావతి రాజధానికి గతంలో ఎదురైన పరిణామాలు? భవిష్యత్తులో ఎదురు కాబోవని అంతా భావిస్తున్నారు. ఇటువంటి తరుణంలో అమరావతి రాజధాని లో రియల్ ఎస్టేట్ రంగం పుంజుకోవడం విశేషం. పెద్ద ఎత్తున రియల్ ఎస్టేట్ వ్యాపారులు అమరావతి వైపు వస్తున్నారు. ముఖ్యంగా గుంటూరు తో పాటు కృష్ణా జిల్లాలో రియల్ ఎస్టేట్ రంగం ఊపందుకుంది.2014లో అధికారంలోకి వచ్చింది తెలుగుదేశం పార్టీఅందరి అభిప్రాయంతో అమరావతిని రాజధానిగా ఎంపిక చేసింది. దీంతో అమరావతి రాజధాని ప్రాంతంలో రియల్ ఎస్టేట్ వ్యాపారాలు భారీగానే సాగాయి. పెద్ద ఎత్తున వెంచర్లు కూడా పడ్డాయి. అంతేకాదు హైదరాబాద్ సహా ఇతర ప్రాంతాల నుంచి కూడా అనేకమంది వచ్చి ఇక్కడ భూములు కొనుగోలు చేయడం ప్రారంభించారు. వెంచర్లలో ప్లాట్లను కూడా కొనుగోలు చేశారు. దీంతో అప్పట్లో రియల్ ఎస్టేట్ భారీ స్థాయిలో ముందుకు సాగింది. పొరుగు రాష్ట్రాలకు ధీటుగా ముందుకు సాగింది. కానీ 2019లో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత సీన్ మారింది. మూడు రాజధానుల అంశం తెరపైకి రావడంతో ఇక్కడ రియల్ ఎస్టేట్ వ్యాపారం ప్రశ్నార్థకంగా మారింది. కనీస కార్యకలాపాలు నిలిచిపోవడంతో అమరావతి అటవీ ప్రాంతంగా మారిపోయింది. రియల్ ఎస్టేట్ రంగం అమాంతం పడిపోయింది. ఆ రంగంలో పెట్టుబడులు పెట్టినవారు తీవ్రంగా నష్టపోయారు.వాస్తవానికి జగన్ మోహన్ రెడ్డి సైతం అమరావతి రాజధానిని కొనసాగిస్తారని అంతా భావించారు. కానీ ఆయన అనూహ్యంగా చంద్రబాబును దృష్టిలో పెట్టుకుని మూడు రాజధానులు అంశాన్ని తెరపైకి తెచ్చారు. 2020లో మూడు రాజధానుల ప్రతిపాదన చేయడంతో ఒక్కసారిగా అమరావతిలో రియల్ ఎస్టేట్ పడిపోయింది. ఆ తరువాత వ్యాపార వర్గాలు హైదరాబాదును ఎంచుకోవడంతో అక్కడి ప్రభుత్వం వ్యాపారులను స్వాగతించింది. అప్పట్లోనే ఏపీలో జగన్ ఉంటే తమ వ్యాపారాలు బాగుంటాయని తెలంగాణ పాలకులు వ్యాఖ్యానించే పరిస్థితి వచ్చింది. గత ఐదు సంవత్సరాల్లో అమరావతిలో ఒక్క ఇటుక కూడా వెయ్యలేదు. దీంతో దాదాపు 50 వేల ఎకరాల భూములు అడవిలా మారిపోయాయి. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే అక్కడ జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టింది. వాస్తవానికి టీడీపీ కూటమి వచ్చిన వెంటనే రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధి చెందుతుందని అంతా భావించారు. అయితే హైదరాబాదులో రియల్ ఎస్టేట్ రంగం విస్తృతికి అక్కడి ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టింది. దీంతో తొలి ఏడాదిలో అమరావతి వైపు రియల్ ఎస్టేట్ వ్యాపారులు చూడలేదు. దీనిని గుర్తించిన సీఎం చంద్రబాబు అమరావతిని విస్తరించి ప్రయత్నాలను చేసి చూపించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులను ఆకర్షించే ప్రయత్నం చేశారు. ప్రస్తుతం అమరావతిలో ఎక్కడ చూసినా రియల్ ఎస్టేట్ వ్యాపారులు, వెంచర్లు భారీ ఎత్తున కనిపిస్తున్నాయి. వందలాది, వాహనాలు యంత్రాలు, కార్మికులు, ఉద్యోగులతో కళకళలాడుతూ కనిపిస్తోంది. ప్రస్తుతం తుళ్లూరు, వెంకటాయపాలెం, మంగళగిరి ప్రాంతాల పరిధిలో రోజుకు కనీసం 20 నుంచి 30 రియల్ ఎస్టేట్ వ్యాపారానికి సంబంధించిన లావాదేవీలు జరుగుతున్నట్లు అధికారిక వర్గాలు చెబుతున్నాయి. మొత్తానికైతే అమరావతిలో రియల్ ఎస్టేట్ రంగం ఊపందుకోవడం విశేషం.

# రాష్ట్రంలో నూతన రైడ్ హైరింగ్ యాప్ రైడ్ఇట్

- కస్టమర్లకు, డ్రైవర్లకు లాభదాయకంగా రైడ్ఇట్
- డ్రైవర్ల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక ఫీచర్లు
- మరే ఫ్లాట్ఫాంలో లేని విధంగా పెట్ ఫ్రెండ్లీ రైడ్ సదుపాయం
- విజయ హాస్పిటల్స్ సౌజన్యంతో డ్రైవర్ల కోసం హెల్త్ కార్డులు
- రైడ్ సమయంలో ఎదురయ్యే వివాదాల పరిష్కారానికి డ్రైవర్లకు లీగల్ మద్దతు
- స్కూల్ పిల్లల కోసం వ్యక్తిగత రైడ్ సౌకర్యం
- విజయవాడతో పాటు మరిన్ని నగరాలకు త్వరలోనే రైడ్ఇట్ విస్తరణ




**విజయవాడ**

ప్రస్తుతం అందుబాటులో ఉన్న రైడ్ హైరింగ్ ఫ్లాట్ఫాంలకు భిన్నంగా సరికొత్త రైడ్ హైరింగ్ యాప్ ఆవిష్కృతమైంది. కస్టమర్లతో పాటు డ్రైవర్లకు సైతం లాభదాయకంగా ఉండేలా సేవలందించేందుకు రైడ్ఇట్ యాప్ సిద్ధమైంది. పూర్తిగా రాష్ట్రంలో రూపుదిద్దుకున్న రైడ్ఇట్ యాప్ ప్రారంభోత్సవ వేడుక సీతారాంపురంలోని సంస్థ కార్యాలయంలో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రైడ్ఇట్ ఫౌండర్ డైరెక్టర్ రవితేజ పైండా, కో-ఫౌండర్ సన్విత మాదల, డైరెక్టర్ ప్రశాంతి కొంగర పాల్గొని రైడ్ఇట్ గురించి వివరించారు. ఈ సమావేశంలో రవితేజ పైండా మాట్లాడుతూ, వినియోగదారులతో పాటు డ్రైవర్లకు కూడా మరింత మేలు చేయాలనే సంకల్పంతో పలు ప్రత్యేక ఫీచర్లతో 'రైడ్ఇట్'కు రూపకల్పన చేశామన్నారు. కస్టమర్లపై ఎటువంటి అదనపు భారం పడకుండా చూసుకుంటూనే, డ్రైవర్లకు మరింత ఆదాయం లభించేలా ఈ యాప్ ను నిర్వహిస్తామని తెలియజేశారు. కస్టమర్ల ఇబ్బందుల పరిష్కారానికి కస్టమర్ కేర్ ఉన్నట్లుగానే, డ్రైవర్లకు ఎదురయ్యే సమస్యల పరిష్కారం కోసం డ్రైవర్ కేర్ కాల్ సెంటర్ ఏర్పాటు చేశామని వివరించారు. యాప్ కేంద్ర కార్యాలయం స్థానికంగా ఉండటం వల్ల డ్రైవర్లు నేరుగా ఆఫీసుకు వచ్చి సులువుగా సమస్యలను పరిష్కరించుకునే వీలు కలుగుతుందని అన్నారు. మిగిలిన ఫ్లాట్ఫాంల్లో మాదిరిగా 'రైట్ఇట్'లో ఎటువంటి వ్యాలెట్ సర్వీసులు ఉండవని, తద్వారా రైడ్ క్యాన్సిల్ ఇబ్బందుల నుంచి కస్టమర్లకు విముక్తి లభిస్తుందని చెప్పారు. జీరో కమిషన్ సేవలను అందించడం ద్వారా కస్టమర్లకు, డ్రైవర్లకు లాభదాయకంగా రైడ్ఇట్ సేవలందిస్తుందని రవితేజ వివరించారు. ప్రస్తుతం విజయవాడ నగరంలో రైడ్ఇట్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చామని, త్వరలోనే రాష్ట్రంలోని మరిన్ని నగరాలకు తమ సేవలను విస్తరిస్తామని ఆయన పేర్కొన్నారు. అనంతరం, రైడ్ఇట్ కో-ఫౌండర్ సన్విత మాదల మాట్లాడుతూ, పలు వినూత్నమైన ఫీచర్లతో రైడ్ఇట్ సేవలందిస్తుందని పేర్కొన్నారు. రైడ్ సమయంలో డ్రైవర్లకు ఎదురయ్యే వివాదాల పరిష్కారం కోసం లీగల్ సపోర్ట్ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైడ్ సమయంలో డ్రైవర్లకు ఎదురయ్యే చట్టపరమైన వివాదాల పరిష్కారం కోసం రైడ్ఇట్ ద్వారా నియమించబడిన అడ్వకేట్లు న్యాయ సహాయం అందిస్తారని చెప్పారు. వీటితో పాటు, పెట్ ఫ్రెండ్లీ రైడ్ సదుపాయాన్ని రైడ్ఇట్‌లో ప్రత్యేకంగా పొందుపరిచామని ప్రకటించారు. పెంపుడు జంతువులతో ప్రయాణించాలనుకునే కస్టమర్లకు పెట్ ఫ్రెండ్లీ రైడ్ ఆప్షన్ చాలా ఉపయుక్తంగా ఉంటుందని, పెట్ ఫ్రెండ్లీ రైడ్ ఎంపిక ద్వారా డ్రైవర్ల నుంచి ఎటువంటి అభ్యంతరాలు లేకుండా సునాయాసంగా రైడ్ చేయవచ్చని తెలిపారు. స్కూల్ పిల్లల కోసం సైతం ప్రత్యేక సర్వీసులను అందుబాటులో తెస్తున్నామని అన్నారు. చిన్నారుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ వ్యక్తిగత రైడ్ సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకొస్తున్నామని సన్విత వివరించారు. రైడ్ఇట్ డైరెక్టర్ ప్రశాంతి కొంగర మాట్లాడుతూ.. డ్రైవర్ల సంక్షేమం కోసం రైడ్ఇట్ ప్రత్యేక కార్యక్రమాలను రూపొందించిందని అన్నారు. విజయ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ సౌజన్యంతో డ్రైవర్లకు హెల్త్ కార్డులు అందజేస్తున్నామని ప్రకటించారు. ఈ హెల్త్ కార్డుల ద్వారా వైద్య చికిత్సల ఖర్చులు, వ్యాధి నిర్ధారణ పరీక్షల చార్జీలు, మందుల ఖరీదుపై 20 శాతం రాయితీ లభిస్తుందని వెల్లడించారు. కస్టమర్లపై ఏ విధమైన అదనపు భారం మోపకుండానే, డ్రైవర్లకు మరింత ఆదాయం లభించేలా, వారి సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ రైడ్ఇట్ యాప్ రూపుదిద్దుకుందని ప్రశాంతి కొంగర తెలియజేశారు.

## మహిళల ఉచిత బస్సు ప్రయాణానికి క్యాబినెట్ రైట్‌రైట్

**5 రకాల బస్సుల్లో రాష్ట్రమంతా ప్రయాణించొచ్చు**

**రోజుకు 26.95 లక్షల మంది మహిళలకు లబ్ధి**

**ఏటా 1,942 కోట్ల వ్యయం**

**అమరావతి**

'సూపర్ సిక్స్' హామీల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ వసతి 'స్త్రీ శక్తి' పేరుతో ఈనెల 15వ తేదీ నుంచి అమల్లోకి వస్తోంది. ఆ రోజు నుంచి మహిళలు ఐదు రకాల బస్సుల్లో రాష్ట్రమంతా ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించవచ్చు. ఈ మేరకు అతివల ఉచిత బస్సు పథకానికి రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. బుధవారం అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం జరిగింది. ఈ భేటీల్లో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు సమాచార, పౌరసంబంధాలు, గృహనిర్మాణ శాఖల మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు వెల్లడించారు. 'మన రాష్ట్రానికి చెందిన మహిళలు, విద్యార్థినులు, ట్రాన్స్‌జెండర్లు.. ఆధార్, ఓటర్ ఐడీ, రేషన్ కార్డును చూపించి.. పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించవచ్చు. అయితే నాన్‌స్టాప్ అంతర్రాష్ట్ర సర్వీసులు, ఇతర కేటగిరీ బస్సులకు, కాంట్రాక్ట్ క్యారేజ్ సర్వీసులు, చార్టెడ్ సర్వీసులు, ప్యాకేజీ టూర్లకు ఇది వర్తించదు. రాష్ట్రంలో ఉన్న మొత్తం ఆర్టీసీ బస్సుల్లో 6,700 బస్సుల్లో (74%) మహిళల ఉచిత ప్రయాణానికి అవకాశం కల్పిస్తున్నాం. దీనివల్ల ప్రభుత్వానికి నెలకు రూ.162 కోట్లు, ఏడాదికి రూ.1,942 కోట్లు ఖర్చవుతుంది.

రాష్ట్రంలో రోజుకు సుమారు 26.95 లక్షల మంది మహిళలకు లబ్ధి చేకూరనుంది. ఏడాదికి 142 లక్షల మంది మహిళలు ఉచిత బస్సు సౌకర్యం వినియోగించుకుంటారని అంచనా. బస్సుల డిమాండ్‌కు తగినట్లుగా ఈ ఏడాది అదనంగా 3 వేల ఎలక్ట్రిక్ బస్సులను కొనుగోలు చేస్తాం. వచ్చే రెండేళ్లలో మరో 1,400 ఎలక్ట్రిక్ బస్సులు ఆర్టీసీ కొనుగోలు చేస్తుంది' అని వెల్లడించారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని, చేనేత కార్మికులకు ప్రభుత్వం ప్రకటించిన పలు రాయితీలకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. చేతి మగ్గాలకు నెలకు 200 యూనిట్లు, పవర్‌లూమ్ మగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించాలని నిర్ణయించింది. చేనేత ఉత్పత్తులపై విధించిన 5 శాతం జీఎస్టీని రాష్ట్ర ప్రభుత్వమే చెల్లిస్తుంది. చేనేత సహకార సంఘాలకు రూ.5కోట్లతో త్రిఫ్ట్ ఫండ్ ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది.




నాయీ బ్రాహ్మణుల అభ్యర్థన మేరకు హెయిర్ కటింగ్ సెలూన్లకు ఉచితంగా నెలకు ఇచ్చే 150 యూనిట్ల విద్యుత్‌ను 200 యూనిట్లకు పెంచడానికి కూడా సమ్మతించింది. ప్రజాగళం మేనిఫెస్టో ప్రకారం మొత్తం 40,808 హెయిర్ కటింగ్ సెలూన్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వర్తించనుంది. ఇందుకోసం ఏడాదికి సుమారు రూ.100 కోట్లు ప్రభుత్వం భరించనున్నది.

**మరిన్ని నిర్ణయాలు..**

2025-26 నూతన బార్ పాలసీకి ఆమోదం. కనీసం నాలుగు దరఖాస్తులు వస్తేనే వేలం విధానం. బార్లకు రాత్రి 11 గంటల వరకు అనుమతి. మొత్తం 840 బార్లలో 10 శాతం కల్లుగీత కార్మికులకు 50శాతం ఫీజు రాయితీతో రిజర్వ్. వచ్చే నెల 1 నుంచి 2028 ఆగస్టు 31 వరకు కొత్త విధానం అమలు.

మంత్రివర్గ ఉపసంఘం సిఫారసు మేరకు మద్యం పర్మిట్ రూములకు అనుమతి. తిరుపతి దగ్గర పర్మిట్ రూమ్స్‌కు 2024-26 లైసెన్సు కాలాన్ని పొడిగించడానికి ఏపీ ఎక్సైజ్ నిబంధనలు, లైసెన్స్ రూల్స్ సవరణకు ఆమోదం.

అల్లూరి జిల్లా వై రామవరం మండలాన్ని ఎగువ వై రామవరం, దిగువ రామవరం మండలాలుగా విభజించడానికి ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేయడానికి అనుమతి.

పాఠశాలల రేషనలైజేషన్ ఆదేశాలకు ధ్రువీకరణ.

ఏపీ ల్యాండ్ ఇన్సెంటివ్ ఫర్ టెక్ హబ్(ఎల్ఐఎఫ్‌టీ) పాలసీ 4.0కి ఆమోదం.

పర్యాటక శాఖకు చెందిన 6 క్లస్టర్లలో 22 హోటళ్లు, రిసార్ట్స్‌ల నిర్వహణకు స్టార్ రేటింగ్ అనుభవం ఉన్న ఏజెన్సీల ఎంపికకు, ఆర్ఎఫ్‌పీ ప్రకటన జారీ చేయడానికి టూరిజం ఎండీకి అధికారం అప్పగింతకు ఆమోదం.

తిరుపతి మండలంలో 35 ఎకరాల ఏపీటీఏ భూమిని టీటీడీ భూమితో మార్పిడి చేసుకోవడానికి.. తిరుపతిలో 25 ఎకరాల టీటీడీ భూమితో ఎక్స్ఛేంజ్ డీడ్‌ను అమలు చేయడానికి, ఒబెరాయ్ గ్రూప్‌నకు భూకేటాయింపును రద్దు చేయడానికి ఆమోదం.

డిస్కంలకు ప్రభుత్వ గ్యారెంటీలు.

మావోయిస్టు పార్టీ, దాని అనుబంధ సంస్థలపై నిషేధం మరో ఏడాది పొడిగింపు.

తిరుపతి, పుట్టపర్తి, గన్నవరం, మొవ్వ, గాజువాకలోని మేజిస్ట్రేట్ కోర్టుల్లో ఐదు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోస్టులు రెగ్యులర్ ప్రాతిపదికన మంజూరు.

పరిశ్రమల అభివృద్ధికి ఏపీఐఐసీ ద్వారా రూ.7,500 కోట్ల రుణం సమీకరణ.

చిత్తూరు జిల్లా శాంతిపురం మండలం తమ్మిగానిపల్లెలో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు కోసం 81.227 సెంట్ల ప్రభుత్వ భూమి ఏపీఐఐసీ చిత్తూరు జోనల్ మేనేజర్‌కు ఉచితంగా బదిలీ.

రాష్ట్రంలోని జర్నలిస్టులకు సంబంధించిన మీడియా అక్రిడిటేషన్ నిబంధనలు జీవో 38 రద్దు.. కొత్తగా రూపొందించిన 'కాంప్రహెన్సివ్ ఏపీ మీడియా అక్రిడిటేషన్ రూల్స్-2025కు ఆమోదం.

## రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్ నుంచి 'మేబి' ఒరిజినల్ సాంగ్

**విజయవాడ**




రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్, బ్రాండ్ వారి ఫ్లాగ్ షిప్ మ్యూజిక్ ఐపీ, యూనివర్సల్ మ్యూజిక్ గ్రూప్ వారి సహకారంలో, రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్ ఒరిజినల్స్ క్రింద ఒక తాజా లైన్-అప్ తో మరలా ముందుకు వచ్చింది. ఇది మెలొడీని, హిప్-హాప్ ను రంగరించే ఒక విలక్షణమైన ఫార్మాట్. పెహ్లే జైసీ బాత్ నహీ, హుడీ, మొహబ్బత్, ఇమ్తిహాన్ వంటి విజయవంతమైన ట్రాక్స్ తర్వాత ఈ ప్లాట్ ఫారం ఇప్పుడు, ఈ సీజన్ లో తన మూడవ ఒరిజనల్, మేబి - అర్మాన్ మలిక్, ఇక్కాల శక్తివంతమైన కొలాబరేషన్ ను తెస్తోంది. పెర్నోడ్ రికార్డ్ ఇండియా చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ మరియు హెడ్ ఆఫ్ గ్లోబల్ బిజినెస్ డెవలప్మెంట్ కార్తిక్ మొహీంద్ర ఈ సందర్భంగా మాట్లాడుతూ, "రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్ ఒరిజినల్స్ తో మేము, బాలీవుడ్ మెలొడీలను, ఉద్రూతలూగించే హిప్-హాప్ బీట్లతో మేళవించి, నిజంగా లివింగ్ ఇట్ లార్జ్ అనే బ్రాండ్ ఫిలాసఫీని మరింతగా పెంపొందిస్తూ, కొత్త ఉత్కంఠభరితమైన సౌండ్ స్కేప్ తో ఈ అనుభవాన్ని మరింత పెంచేందుకు మేము సిద్ధంగా ఉన్నాం" అని పేర్కొన్నారు.

## ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను విజయవంతం చేయండి

**తల్లిపాలు బిడ్డకు అమృతం**

**లీ ఫార్మా సేవలు అభినందనీయం**

**ఎమ్మెల్యే సంధ్యారాణి**



**విశాఖపట్నం**

ప్రపంచతల్లిపాల వారోత్సవాలను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఎమ్మెల్యే సంధ్యారాణి పిలుపునిచ్చారు. ఈ వారోత్సవాలపై ప్రజలను చైతన్యం కలిగించే విధంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు  పెద్ద ఎత్తున కృషి చేయాలని, బిడ్డకు తల్లిపాలు అమృతం వంటివని ఆమె తెలిపారు. తల్లిపాల వారోత్సవాల్లో  భాగంగా లీ ఫార్మా, లీ హెల్త్ డొమైన్, దీక్ష మహిళా సొసైటీ సంయుక్తంగా గర్భిణీలు, పాలిచ్చే తల్లుల కోసం ఒక ప్రత్యేక అవగాహన సదస్సును నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో తల్లిపాల ప్రాముఖ్యత.. పాల ఉత్పత్తిని ఎలా పెంచాలి.. సరైన పోషకాహారం తీసుకోవడంపై నిపుణులు మహిళలకు ఆచరణాత్మక సలహాలు అందించారు. సదస్సులో గర్భిణీలు, పాలిచ్చే తల్లులకు ఉచితంగా హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించి, వారికి పోషకాహార కిట్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లీ ఫార్మా డైరెక్టర్ లీలా రాణి మాట్లాడుతూ బిడ్డకు తల్లి పాలు మొదటి టీకా అని, ప్రతి తల్లి తల్లిపాల ప్రాముఖ్యతను తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జయలక్ష్మి, సరోజిని, శాంతి తదితరులు పాల్గొన్నారు.

## హిమాలయ బేబీ కేర్ బ్రెస్ట్ ఫీడింగ్ క్యాంపెయిన్ ప్రారంభం



**విజయవాడ**

డాక్టర్లు సిఫార్సు చేసే బ్రాండ్‌గా పేరుగాంచిన హిమాలయ బేబీ కేర్, వరల్డ్ బ్రెస్ట్‌ఫీడింగ్ వీక్ సందర్భంగా హిమాలయ బేబీకేర్ 'హర్ కదమ్ హర్ మాకేసాత్' పేరుతో సరికొత్త క్యాంపెయిన్ ప్రారంభించింది. తల్లులు తమ పిల్లలకు ఎప్పుడైనా, ఎక్కడైనా పాలు పట్టడమే ఈ క్యాంపెయిన్ లక్ష్యం. ఈ ప్రచార చిత్రంలో బహిరంగ ప్రదేశాల్లో తల్లులు శిశువుకు పాలిచ్చేటప్పుడు ఎదుర్కొనే సమస్యలను ముందుకు తెచ్చింది. ఈ సందర్భంగా హిమాలయ వెల్నెస్ కంపెనీ బేబీ కేర్ డైరెక్టర్ ఎన్వీ చక్రవర్తి మాట్లాడుతూ 'హిమాలయ బేబీ కేర్' కేవలం ఉత్పత్తుల వరకే పరిమితం కాదని, తల్లులకు భావోద్వేగంగా, శారీరకంగా, సామాజికంగా తోడుండాలన్నదే లక్ష్యమన్నారు. ఈ ప్రచారంలో అనేకమంది తల్లులు ఎప్పుడూ చెప్పలేని భావాలకు ఒక గొంతుక ఇవ్వాలన్నదే తమ ఆకాంక్ష అన్నారు. ప్రతీ లాలిపాట తల్లి ధైర్యంగా, సౌకర్యంగా ఆలపించగలిగేలా ఉండాలన్నారు. %ఘుఝ% 500 పైగా హ్యాపీ ఫీడింగ్ రూమ్స్ ద్వారా తల్లులు ఎక్కడ ఉన్నా.. ఆ ప్రశాంతతకు చేరువ కావాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు.  ఇందులో భాగంగా హిమాలయ బేబీ సోప్, లోషన్, క్రీమ్ ప్యాకుల అమ్మకాలపై ప్రతి ప్యాక్ నుంచి రూ.ఐదు శుభ్రమైన పాలించే గదుల నిర్మాణానికి ఉపయోగిస్తున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం 5.5 మిలియన్లకు పైగా తల్లులు ఈ సౌకర్యాలను వినియోగించుకుంటున్నారని పేర్కొన్నారు.

# విజయవంతంగా మెగా రిసా

**విజయవాడ**

సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) మార్కెట్ మౌలిక సదుపాయాల సంస్థల సహకారంతో కలిసి, టైర్-2, టైర్-3 నగరాల్లో పెట్టుబడిదారుల విద్య, అవగాహనను విస్తరించేందుకు 'మెగా ప్రాంతీయ పెట్టుబడిదారుల సెమినార్ల'ను ఆవిష్కరించింది. ఈ సెమినార్లు, పెట్టుబడిదారులకు సురక్షితమైన, బాధ్యతాయుత పెట్టుబడుల పట్ల అవగాహన పెంపొందించడంతో పాటు, సెక్యూరిటీల మార్కెట్లో కొత్తగా ప్రవేశించేవారికి సరికొత్త దిశను చూపిస్తాయి. ఇప్పటికే మార్కెట్లో ఉన్న పెట్టుబడిదారులకు సమగ్ర సమాచారాన్ని అందించి, అవగాహనతో కూడిన పెట్టుబడుల వైపు ప్రోత్సహించడమే ఈ ప్రయత్నం ముఖ్య ఉద్దేశ్యం. సెబీ పెట్టుబడిదారుల ప్రయోజనాలను కాపాడడంలోభాగంగా అనేక అవగాహన కార్యక్రమాలను చేపట్టింది. వాటిలో 'మెగా రిసా' కూడా ఒకటి. సెక్యూరిటీస్ మార్కెట్ ట్రైనర్-ఇన్వెస్టర్ అవేర్‌నెస్‌ప్రోగ్రామ్, చెక్, వ్యాలిడేటెడ్ యుపిఐ హ్యాండిల్స్, 'సారథి' మొబైల్యాప్, సెంట్రలైజ్డ్ ఫీ కలెక్షన్ మెకానిజం, స్టాండర్డైజ్డ్ కాంట్రాక్ట్ నోట్స్,వినియోగదారుల గిరాకీ పరిష్కార మెకానిజమ్స్, నేషనల్ ఫైనాన్షియల్ లిటరసీక్విజ్ వంటి ప్రారంభాలన్నీ పెట్టుబడిదారుల హక్కులను బలపరిచే దిశగా రూపొందించబడ్డాయి. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్, నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ భాగస్వామ్యంతో సెక్యూరిటీస్ అండ్ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా విశాఖపట్నంలో 'స్మార్ట్ పెట్టుబడి-సురక్షితమైన భవిష్యత్తు వైపు' అనే ఇతివృత్తంతో మెగా రిసాను విజయవంతంగా నిర్వహించింది. ఈ అవగాహన కార్యక్రమానికి 800 మందికి పైగా సంభావ్య పెట్టుబడిదారులు హాజరయ్యారు. ఇందులో 70 శాతం మంది మహిళలు పాల్గొన్నారు. మెగా రిసాకు ముఖ్య అతిథిగా సెబీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి. రామ్ మోహన్ రావు, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంద్ర ప్రసాద్, సెబీ సీజీఎం దీప్తి అగర్వాల్, డీసీపీ కృష్ణ కాంత్ పటేల్ తదితరులు హాజరయ్యారు.

# “అతిసారం” కేవలం ‘ఇద్దరికే ‘30 మందికి కాదు

## ఆరోగ్యవంతంగా బాలికలు

### మీడియా సమావేశంలో స్పష్టం చేసిన కోడూరు బాలికల కళాశాలప్రిన్సిపాల్ ఎస్తేరమ్మ డి సి ఓ ప్రభావతి



**తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం ఆగస్టు 6**

తోటపల్లి గూడూరు మండలం కోడూరు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బాలికల గురుకుల కళాశాల లో ఇద్దరు బాలికలు ఇంటర్ టెన్త్ క్లాస్ చదువుతున్న గ్లోరీ , గాయత్రి లకు మంగళవారం సాయంకాలం అతిసారం సోకడంతో వెంటనే స్పందించి కోడూరు పీహెచ్ సి కి తరలించగా మెరుగైన వైద్యం కోసం నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి చేర్చడం జరిగిందని వారు ఆరోగ్యవంతంగా ఉన్నారని అదేవిధంగా మరో నలుగురిలో ముగ్గురికి జ్వరం ఒకరికి అతిసారా ఉండడం గమనించి వారిని కూడా నెల్లూరు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స జరిపి డిశ్చార్జి చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్తేరమ్మ డి సి ఓ ప్రభావతి ఎంఈఓ జయ రామానాయుడుబుధవారం నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో పేర్కొన్నారు. 30 మందికి అతిసారం సోకిందన్న వార్తను వారు ముక్తకంఠంతో ఖండించారు ..అతిసారం వార్త కొన్ని మీడియా కథనాలు రావడంతో జిల్లా మండలఅధికారులు వెంటనే స్పందించి కోడూరు గురుకుల కళాశాలకు తరలివచ్చారు. డి సి ఓ ప్రభావతి తహసిల్దార్ పద్మావతి ఎంపీడీవో వెంకటేశ్వర్లుఎంఈఓ జయ రామానాయుడు ఎస్సై వీరేంద్రబాబు వంటగది త్రాగునీటి వసతులు పారిశుధ్యం పరిశుభ్రత తదితరవిషయాలను పరిశీలించారు. వంటగది పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిల్లలు అస్వస్థత




గురైనప్పుడు వెంటనే సమాచారం వారి తల్లిదండ్రులకు కుటుంబీకులకు చెప్పాలని ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. పిల్లలకు ప్రధానంగా చేతి శుభ్రత గురించి ఆరోగ్య విషయాలపై అవగాహన కలిగించాలని కోడూరు

పీ హెచ్ సి వైద్యులకుకళాశాల సిబ్బందికి సూచించారు.

చిన్న చెరుకూరు గ్రామానికి చెందిన పేరెంట్ రామకోటయ్య కళాశాల పరిస్థితులను డిసిఓకు వివరించారు పిల్లలకు ఆరోగ్యం బాగా లేనప్పుడు వారి పేరెంట్స్ కు తెలియజేసి అనవసర జాప్యం లేకుండా చూడాలన్నారు ఈ కళాశాలలో త్రాగునీటి వసతులకు ఒకే మోటారు ఉన్నందున అదనంగా మరొక మోటార్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందితల్లిదండ్రులు బయట నుంచి తీసుకువచ్చేఆహార వస్తువులను క్రమబద్ధం చేసే విధంగా చర్యలు ఉంటే మంచిదన్న అభిప్రాయం పలువురు వ్యక్తం చేశారుఇటీవల ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన పేరెంట్స్ సమావేశంలో ప్రిన్సిపాల్ కళాశాలలో నెలకొన్న పరిస్థితులను ముఖ్య అతిథులకు వివరించడం జరిగింది.

## వర్జీనియా పొగాకు, పామాయిల్ రైతుల సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లిన పుట్టా మహేష్ కుమార్

### కేంద్ర వాణిజ్య మంత్రి పియూష్ గోయల్ కలిసిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్



**ఏలూరు స్వర్ణ సాగరం**

ఆంధ్ర ప్రదేశ్ లోని పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన వర్జీనియా పొగాకు రైతుల సమస్యలను కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ పియూష్ గోయల్ దృష్టికి తీసుకువెళ్ళారు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. న్యూఢిల్లీలోని కేంద్ర మంత్రి కార్యాలయంలో కలిసిన ఎంపీ పుట్టా మహేష్.. 2024- 25 ఏడాదిలో ఏపీ రైతులు 80 మిలియన్ కేజీల పొగాకు ఉత్పత్తి చేయగా, కేంద్రం 60 మిలియన్ కేజీల పొగాకు విక్రయాలకే అనుమతి ఇచ్చిందని, ఇప్పటి వరకూ 35 మిలియన్ కేజీలు మాత్రమే సేకరించారని, ఈ సీలింగ్ తొలగించి,రైతుల వద్ద ఉన్న అదనపు పొగాకును కూడా విక్రయించడానికి అనుమతి ఇవ్వాలని కేంద్ర మంత్రిని కోరారు. పామాయిల్ రైతుల సమస్యలను కూడా కేంద్రమంత్రి దృష్టికి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తీసుకువెళ్ళారు. ఇటీవల పామాయిల్ దిగుమతులపై సుంకం తగ్గించడం వల్ల రైతులు నష్టపోతున్న పరిస్థితులను కూడా ఎంపీ కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ పియూష్ గోయల్ దృష్టికి తీసుకు వచ్చారు. ముడి పామ్ ఆయిల్ సిపిఓ ధరను టన్నుకు రూ. 1,25,000/- ఉండేట్లు చూడాలని కేంద్ర మంత్రిని కోరినట్లు ఎంపీ తెలిపారు. సమస్యలను సావధానంగా విన్న కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ పియూష్ గోయల్ అతి తక్కువ పెనాల్టీతో అనుమతి ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తామని కేంద్రమంత్రి హామీ ఇచ్చారని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

## నూజివీడు రింగ్ రోడ్డు సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్.

### కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ను కలిసిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్.



**ఏలూరు స్వర్ణ సాగరం**

కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ను కలిసిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. నూజివీడు పట్టణ ప్రజల కోరికమేరకు రింగ్ రోడ్డును త్వరగా శాంక్షన్ చేయవలసిందిగా కేంద్ర మంత్రిని కోరినట్లు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారని, త్వరలోనే కేంద్ర కేబినెట్ అనుమతి తీసుకుని నూజివీడుకు రింగ్ రోడ్డును ప్రకటించే అవకాశం ఉందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## అంగన్వాడి పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం



**ఇందుకూరుపేట స్వర్ణసాగరం ఆగస్టు 6**

ఇందుకూరుపేట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో ఇందుకూరుపేట, టీపీ గూడూరు, ముత్తుకూరు మండలాల్లో 2 అంగన్వాడి కార్యకర్తలు ,11 అంగన్వాడి హెల్పర్స్ పోస్టులకు 05/08 2025 నుండి 26/08/2025 సాయంత్రం లోపల అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరడమైనది. అంగన్వాడి కార్యకర్తలు మరియు హెల్పర్ పోస్ట్ లకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు ఈ క్రింద తెలిపిన అర్హత కలిగి ఉండాలి.

1) పదవ తరగతి పాస్ కాబడి ఉండవలెను .

2)01/07/ 2025 నాటికి 21 సంవత్సరముల నుండి 35 సంవత్సరంలోపు వయసు కలిగిన వారై ఉండవలెను .3) స్థానిక వివాహిత మహిళలు అయి ఉండవలెను అవివాహకులు అనర్హులు. 4) పై పోస్టుల ఎంపిక ప్రక్రియ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు రూల్ ఆఫ్ రిజర్వేషన్ మేరకు జరుగును. మీ ప్రాంతంలో ఖాళీగా ఉన్న పోస్టులకు ఏ కులము నిర్ణయించబడినదో సదరు కులం వారు మాత్రమే అర్హులు.

5) ఎస్సీ మరియు ఎస్టీ హ్యాబిటేషన్ పోస్టులకు ఎస్సీ మరియు ఎస్టీ అభ్యర్థులు మాత్రమే అర్హులు. 6) పదవ తరగతి పాస్ కాబడిన వారు లేనియెడల తదుపరి తరగతుల వారు అర్హులు.

7) 21 సంవత్సరం నుండి 35 సంవత్సరాల లోపు వయసు కలిగిన వారు లేనియెడల 18 సంవత్సరాలు నిండిన వారు అర్హులు. అప్పర్ ఏజ్ నందు మినహాయింపు లేదు.

అర్హులైన అభ్యర్థులు ఇందుకూరుపేట ఐసిడిఎస్ కార్యాలయం ముందు దరఖాస్తులు సమర్పించవలసిందిగా ఇందుకూరుపేట అడిషనల్ సిడిపిఓ ఎం రాజ్యలక్ష్మి తెలిపారు

## హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న మాజీ వార్డ్ కౌన్సిలర్ భర్త ని పరామర్శించిన కిలివేటి సంజీవయ్య.....!

### డాక్టర్ తో యోగ క్షేమాలు గురించి చర్చించారు.....?



**స్వర్ణ సాగరం (నాయుడుపేట) ఆగస్టు 06.**

తిరుపతి జిల్లా నాయుడుపేట మండలం సూళ్లూరుపేట నియోజకవర్గం లోని నాయుడుపేట మండలం 13వ మున్సిపల్ వార్డు కౌన్సిలర్ గారి భర్త చిందేటి వెంకటేశ్వర్లు గారు మొన్న రాత్రి ప్రమాదం జరగడంతో నెల్లూరులోని ఎనెల్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ సమన్వయకర్త కిలివేటి సంజీవయ్య ఎనెల్ హాస్పిటల్ కు వెళ్లి చిందేటి వెంకటేశ్వర్లు ని పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

సంజీవయ్య గ వెంట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కటకం జయరామయ్య తదితరులు ఉన్నారు.

## అక్రమంగా మట్టి తరలిస్తున్న జెసిబి నీ పోలీసులకు అప్పగించిన తాసిల్దార్ రమేష్ బాబు



**పూతలపట్టు స్వర్ణసాగరం ఆగస్ట్ 6**

పూతలపట్టు మండలంపి కొత్తకోట రెవిన్యూ TK పల్లిగ్రామం నందు అక్రమంగా మట్టి తారలిస్తూ మరియు ప్రభుత్వ భూమినందు అక్రమంగా చొరబడి చదును చేస్తుండగాశ్రీ య-ంవత పూతలపట్టు తహసీల్దార్ రమేష్ బాబు జెసిబి ని సీజ్ చేసి పూతలపట్టు పోలీస్ స్టేషన్ నందు అప్పగించడం జరిగినది

తిరుపతి

చిత్తూరు నెల్లూరు అనంతపురం

విలేకరులు కావలెను

సంప్రదించండి : 9440352036

## నేడు ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ పర్యటన వివరాలు



**స్వర్ణ సాగరం (నాయుడుపేట) ఆగస్టు 06......**

తిరుపతి జిల్లా సులూరుపేట నియోజకవర్గంలో మండల కన్వీనర్ ఎన్నికల కార్యక్రమని సులూరుపేట నియోజకవర్గ డాక్టర్ నిలబల విజయశ్రీ నాయుడుపేట మండలంలో ప్రారంభిస్తారు మొదటిగానాయుడుపేట పట్టణంలోని శ్రీ శ్రీనివాస కళ్యాణ మండపం నందుఉదయం 10:00 గంటలకు పెళ్లకూరు మండల కన్వీనర్ ఎన్నికలు ఎన్నుకుంటారు. అనంతరం ఉదయం 11:00 గంటలకు ఓజిలి మండల కన్వీనర్ ఎన్నికలు. మధ్యాహ్నం 12:00 నాయుడుపేట మండల కన్వీనర్ ఎన్నికలు . మధ్యాహ్నం 1:00 గంటకు నాయుడుపేట పట్టణం కన్వీనర్ నూ ఎన్నుకుంటారు. ఈ కార్యక్రమానికి ఎన్నికల నియోజకవర్గ అబ్జర్వర్ శ్రీ జడ్ శివప్రసాద్ తో కలిసి పాల్గొంటారు.

కావున,బూత్ కన్వీనర్లు యూనిట్ ఇన్చార్జిలు, క్లస్టర్ ఇన్చార్జిలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, మండల, జిల్లా, రాష్ట్రస్థాయి వరకు వివిధ హోదాలో ఉన్న నాయకులు తప్పనిసరిగా పాల్గొనాలని క్యాంపు కార్యాలయం నుండి కోరడమైనది.

## ఆంధ్ర ప్రదేశ్ ఫుడ్ కమిషనర్ దేవి గంజిమల ఆకస్మిక తనిఖీలు



**పూతలపట్టు స్వర్ణ సాగరం ఆగస్ట్ 6**

ఆంధ్రప్రదేశ్ ఫుడ్ కమిషనర్ దేవి గంజిమల పూతలపట్టు ఉన్నంత పాఠశాలలో బుధవారంఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తన్నిఖీలలో భాగంగా ఉన్నత పాఠశాలలో వంటశాలను పరిశీలించి, విద్యార్థులకు తగు మోతాదులో సరైన భోజనం అందించడం లేదని వంట వారిపై మరియు ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులపై మండిపడ్డారు. ఎలాంటి తప్పిదాలు జరగకుండా చూసుకోవాలని వారికి సూచించారు. పర్యటనలో భాగంగా దేవి గంజిమల మాట్లాడుతూ నిన్నటి నుంచి చిత్తూరు జిల్లాలో పర్యటిస్తున్నామని స్కూల్స్,అంగన్వాడి సెంటర్స్, ఎంఎల్ఎస్ పాయింట్స్, రెసిడెన్షియల్ హాస్టల్, వెల్ఫేర్ హాస్టల్, కొన్ని పీహెచ్సీలు సందర్శించి ఇప్పుడు పూతలపట్టు ఉన్నత పాఠశాలలో తనిఖీలు నిర్వహించామని తెలిపారు. రేపటి నుంచి తిరుపతి జిల్లాలో పర్యటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ డబ్ల్యూ నాగేశ్వరరావు తో పాటు పలువురు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## కోడూరు బాలికల గురుకుల కళాశాల ఆరోగ్య పరిస్థితులను సమీక్షిస్తున్న అధికారులు

**తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం ఆగస్టు 6**

కోడూరు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గురుకుల బాలికల కళాశాలలో అతిసార వార్తపై స్పందించిన డి సి ఓ ప్రభావతి తహసిల్దార్ పద్మావతి ఎస్సై వీరేంద్రబాబు ఎంఈఓ జయ రామానాయుడు ఆరోగ్య వైద్య సిబ్బంది పరిస్థితులను సమీక్షించారు. పరిశుభ్రత పట్ల అప్రమత్తంగా ఉండాలని పారిశుధ్యం విషయంలో జాగ్రత్త వహించాలని వంటశాల గది నిత్యం పర్యవేక్షిస్తుండాలని ప్రిన్సిపాల్ కు సూచించారు. బాలికలకు ఆరోగ్య విషయంపై పరిశోధనలు చేశారు

## సౌత్ జోన్ అథ్లెటిక్స్ కు నరసాపురం విద్యార్థునీలు

### పి ఈ టి ముజీరుకు అభినందనలు



**ఇందుకూరుపేట స్వర్ణ సాగరం ఆగస్ట్ 6**

నెల్లూరు లోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో జరిగిన సౌత్ జోన్ అథ్లెటిక్స్ యందు ఇందుకూరుపేట మండలం, నరసాపురంలోని యం వి ఆర్ ఆర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఈనెల 3న కుమారి ఇ.ప్రసన్న 7వ తరగతి విద్యార్థిని 60%వీతీం%, లాంగ్ జంప్ మరియు 600% లో మరియు పి. జ్యోతి 10 వ తరగతి విద్యార్థిని లాంగ్ జంప్ మరియు 600% లో విజయం సాధించి ఈ నెల 9,10మరియు 11వ తేదీలలో బాపట్ల జరుగు సౌత్ జోన్ అథ్లెటిక్స్ లో నెల్లూరు జిల్లా తరుపున పాల్గొనబోతున్నారు. వీరికి ఈరోజు పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. నాగేశ్వరావు , పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ శ్రీనివాసులు మరియు పాఠశాల సిబ్బంది అభినందన సభను ఏర్పాటు చేసి విజయం సాధించిన విద్యార్థులకు వ్యాయామ ఉపాధ్యాయులు షేక్ ముజీర్ ను అభినందించి సౌత్ జోన్ పోటీలలో కూడా విజయం సాదించాలి అని అశ్విర్వదించినారు. పాఠశాల విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో విజయం సాధించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసినారు

# కాణిపాక స్వామివారి ని దర్శించుకున్న సినీ నటి రమ్యకృష్ణ





**కాణిపాకం, ఆగస్టు 6 స్వర్ణ సాగరం**

కాణిపాక స్వామివారిని దర్శించుకున్న సినీ నటి రమ్యకృష్ణ. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని దర్శించుకున్న అగ్ర సినీ నటి రమ్యకృష్ణ , స్వామి వారిని దర్శించుకున్నారు, వీరికి దర్శన ఏర్పాట్లు చేసి అనంతరం ఆశీర్వాద మండపంలో వేద పండితులచే ఆశీర్వాదం అందుకున్నారు, స్వామివారి తీర్థప్రసాదాలు చిత్రపటాన్ని అందజేసిన సూపర్డెంట్ వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, తదితరులు ఉన్నారు.

# మున్సిపల్ దుకాణల అద్దె బకాయిలు చెల్లించండి..!



**స్వర్ణ సాగరం నాయుడుపేట ఆగస్టు 06...**

మున్సిపల్ దుకాణల అద్దె బకాయిలను తక్షణమే చెల్లించాలని మున్సిపల్ మేనేజర్ ఎం. ఉరుకుందమ్మ కోరారుబుధవారం నాడు కమీషనర్ ఫజులుల్లా ఆదేశాల మేరకు పట్టణంలోని బకాయి ఉన్న మున్సిపల్ దుకాణాలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె దుకాణ లీజుదారులతో బకాయిల చెల్లింపుపై చర్చించారు. ఒక నెల బకాయి ఉంటే తాము కూడా ఒత్తిడి తీసుకురామని, అయితే నెలల పాటు అద్దె పెండింగ్ ఉంటే ఏలా అని ప్రశ్నించారు. వారం లోపు బకాయి ఉన్న అద్దెలు చెల్లించాలని, లేనిపక్షంలో దుకాణలకు తాళాలు వేస్తామని ఆమె హెచ్చరించారు.

# రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం



**కాణిపాకం ఆగస్ట్:6 స్వర్ణసాగరం**

రండి టి తాగుతూ మాట్లాడుకుందాం. కాణిపాకం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఉద్యోగులతో రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం నిర్వహించారు కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన ఇప్పటివరకు ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం అన్యాయమని ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు వి. శివయ్య ఆరోపించారు ఇప్పటికే సుమారు 25 వేల కోట్ల ప్రభుత్వ బకాయిల చెల్లించాల్సింది ఉందన్నారు, ఇప్పటి పరిస్థితులలో అంత పెద్ద మొత్తంలో బకాయిలు చెల్లించే పరిస్థితుల్లో ప్రభుత్వం లేదు కావున ప్రత్యామ్యంగా ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములను ఇల్లు స్థలాలుగా కేటాయించి వారికి ఇవ్వవలసిన బకాయిలను జమ చేసుకోవాలని కోరారు, ఉద్యోగుల సమస్యలను మా సంఘం దృష్టికి తీసుకొస్తే ప్రభుత్వానికి విన్నవిస్తామని తెలియజేశారు.

# రవాణా శాఖ మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డిని కలిసిన టిడిపి నేత నెలవల రాజేష్



**స్వర్ణ సాగరం(నాయుడుపేట) ఆగస్టు 6**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండపల్లి రామ్ ప్రసాద్ రెడ్డిని బుధవారం విజయవాడలోని ఆయన క్యాంపు కార్యాలయంలో సూళ్లూరుపేట నియోజకవర్గ టిడిపి నేత నెలవల రాజేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డికి నెలవల రాజేష్ శాలువా కప్పి,సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# వైభవంగా కుంభాభిషేక మహోత్సవ వేడుకలు





**పెళ్లకూరు స్వర్ణసాగరం ఆగస్టు 6.**

మండలంలోని రోసనూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కుంభాభిషేక మహోత్సవ వేడుకలను బుధవారం గ్రామస్తులు వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణం అంతా చలువ పందిళ్ళ వేసి గ్రామంలోని ప్రధాన వీధులను విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. మంగళ వాయిద్యములు నడుమ వేద పండితుల మంత్రోచ్చారణలతో మహా హోమం నిర్వహించి స్వామివారికి అభిషేక పూజలు చేశారు. మేళ తాళాలు, కర్పూర హారతులు, వేదమంత్రాలతో స్వామివారికి ధూప దీప నైవేద్యముల సమర్పించి మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా సూళ్లూరుపేట శాసన సభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ దంపతులు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు, విజయశ్రీ దంపతులను పట్టు వస్త్రాలతో



సత్కరించి తీర్థప్రసాదాలను అందజేశారు. కుంభాభిషేక మహోత్సవ వేడుకలను పురస్కరించుకొని స్థానికులకు 10వేలు నగదును వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దొమ్మరాజు సత్యనారాయణ రాజు, శివమ్మ, సుబ్బారావు, ఉదయ్ కుమార్, భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ కోసం రైతులు పేర్లు నమోదు చేసుకోవాలి







వ్యవసాయ సంచకులు ఎం. నాగార్జునసాగర్......!

**స్వర్ణ సాగరం (నాయుడుపేట) ఆగస్టు 06**

దఅన్నదాత సుఖీభవ పథకంలో నగదు జమకాని రైతులు తమ పేర్లను ఆధార్ నంబర్ సీడింగ్ చేసుకోవాలని నాయుడుపేట మండలం సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం నాగార్జునసాగర్ తెలియజేశారు. బుధవారం నాయుడుపేట మండలంలోని కాపులూరు కూచివాడ గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జాయింట్ ఎల్పీఎంలను తొలగించుకుని వ్యవసాయ సహాయకులను కలిసి రైతులు తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. నాయుడుపేట మండల వ్యవసాయ అధికారి జోగి గణేష్ మాట్లాడుతూ కె ఎన్ ఎం 1688,ఎం టి ఓ 1010 రకాల వరి సాగులో కాండం ఎండు తెగులు ఉధృతంగా ఉందన్నారు. దానిని నివారించేందుకు వాలిడా మైసిన్ పురుగుమందును ఒక లీటరు నీటిలో 2.5 మిల్లీ లీటర్లను కలిపి పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వి ఏ ఏ లు చెంగల్ రాజు, భావన పలువురు రైతులు పాల్గొన్నారు.

# చిత్తూరు జిల్లా బాల్ బ్యాడ్మింటన్ జట్ల ఎంపిక శిబిరం శ్రీకాళహస్తిలో ఘనంగా నిర్వహణ



**స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్**

ఈ నెల మూడవ తేదీన శ్రీకాళహస్తి మహిళా డిగ్రీ కళాశాల గ్రౌండ్ ఆవరణమునందు ఉమ్మడి చిత్తూరు జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చిత్తూరు జిల్లా సబ్ జూనియర్స్ మరియు సీనియర్స్ జిల్లా జట్ల ఎంపిక జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోలా విశాలాక్షి , గుడ్లూరు మయూరి , టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున రెడ్డి , కొట్టె సాయి మరియు గరికపాటి చంద్ర పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సుమారుగా 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. చిత్తూరు జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు సిహెచ్ వెంకటస్వామి , అసోసియేషన్ సభ్యులు, సీనియర్ క్రీడాకారులు మరియు వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారని చిత్తూరు జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి పి బాలాజీ ఒక ప్రకటనలో తెలియజేశారు. సబ్ జూనియర్స్ బాలుర జట్టు: డి లక్ష్మీనరసింహారెడ్డి (నగరి), ఎం హేమంత్ (శ్రీకాళహస్తి), రక్షణ్ (నగిరి), దర్శన్ (శ్రీకాళహస్తి), దిలీప్ (శ్రీకాళహస్తి), భరత్ (శ్రీకాళహస్తి), జంబాడ నికాష్ (నాగరాజు కుప్పం), మహమ్మద్ హుస్సేన్ (పీలేరు).

సబ్ జూనియర్ బాలికల జట్టు: ప్రశాంతి (శ్రీకాళహస్తి), టీ జోష్ణ (నాగరాజు కుప్పం), నాగలక్ష్మి (నగిరి), భానుప్రియ (తిరుపతి), జూలీ (జంబాడ), దుర్గ (తిరుపతి), కల్పన (జంబాడ), శ్రీలక్ష్మి (మదనపల్లి), నిహారిక (మదనపల్లి), లక్ష్మీ ప్రియ (శ్రీకాళహస్తి). సీనియర్ ఉమెన్: స్వర్ణలత (శ్రీకాళహస్తి), స్వప్న (శ్రీకాళహస్తి), మమత (నగరి), తేజు (మహిళా యూనివర్సిటీ తిరుపతి), రమ్య (శ్రీకాళహస్తి), ఉషారాణి (పీలేరు), ఉమా (శ్రీకాళహస్తి), గీతిక (శ్రీకాళహస్తి), విమల (విజయపురం), చంద్రిక (మహిళా యూనివర్సిటీ), రిత్విక (శ్రీకాళహస్తి), డిష్మిత (శ్రీకాళహస్తి), ఆర్ లక్ష్మి (శ్రీకాళహస్తి), యామిని (మహిళా యూనివర్సిటీ తిరుపతి), మాలతి (మహిళా యూనివర్సిటీ తిరుపతి). సీనియర్ పురుషుల జట్టు: రాజేష్ (పీలేరు), మనోజ్ కుమార్ రెడ్డి (పీలేరు), తేజేష్ (నగిరి), ఇక్బాజ్ (నగిరి), విష్ణువర్ధన్ (పీలేరు), పవన్ కుమార్ (మదనపల్లి), వెంకట్ (శ్రీకాళహస్తి), బి మనోజ్ కుమార్ (ఎర్రవారిపాలెం), తరుణ్ (శ్రీకాళహస్తి), క్రాంతి కుమార్ (శ్రీకాళహస్తి).

# శ్రీకాళహస్తిలో విద్యార్థులకు గుర్తింపు కార్డులు పంపిణీ



**స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్**

శ్రీకాళహస్తిలోని ఎస్ ఎం ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం నాడు మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల, ఈశ్వరయ్య కాలనీ విద్యార్థులకు దాదాపు 5000 రూపాయల విలువైన గుర్తింపు కార్డులను అందజేశారు. ఎస్ ఎన్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీ కుమార్ మోహన్ రావు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తొట్టంబేడు పాఠశాల సహాయకుల సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖాధికారి శ్రీమతి ఆర్. భువనేశ్వరి, తొట్టంబేడు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ మోహన్ బాబు విచ్చేశారు. ఈ సందర్భంగా ఎస్ ఎం ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీ కుమార్ మోహన్ రావు మాట్లాడుతూ, తన తల్లి శ్రీకాళహస్తిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా సేవలందించారని, ఆమె జ్ఞాపకార్థం ఎస్ ఎన్ ఆర్ ఫౌండేషన్ ద్వారా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల కమిటీ సభ్యుల విజ్ఞప్తి మేరకు గ్రామీణ ప్రాంత విద్యార్థులకు గుర్తింపు కార్డులు అందజేస్తున్నట్లు వారు వివరించారు. మండల విద్యాశాఖాధికారి శ్రీమతి భువనేశ్వరి మాట్లాడుతూ, విద్య ద్వారానే సమాజంలో అన్ని అవకాశాలను సాధించగలమని, క్షేత్రస్థాయిలో ఇటువంటి సేవా కార్యక్రమాలకు సహకరిస్తున్న స్వచ్ఛంద సంస్థలకు, వ్యక్తులకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ మోహన్ బాబు, ఈశ్వరయ్య కాలనీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ పోతురాజు, ఉపాధ్యాయులు శ్రీమతి మునిలక్ష్మి, శ్రీమతి రాజారాణి, శ్రీమతి జ్యోతిదేవి, శ్రీమతి శిరీష, ఎస్ ఎన్ ఆర్ ఫౌండేషన్ సభ్యులు శ్రీ వెంకయ్యబాబు, శ్రీ మునిశేఖర్, తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు

స్వర్ణసాగరం



# భారతీయ జనతా పార్టీ సారథ్యం ర్యాలీలో నాయుడుపేట బిజెపి నాయకుడు..!

## ర్యాలీలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి..!

స్వర్ణ సాగరం నాయుడుపేట ఆగస్టు 06.

బిజెపి రాష్ట్ర అధ్యక్షు పివిఎన్ మాధవ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పగ్గాలు చేతపట్టిన అనంతరం ప్రతి కార్యకర్తను కలవాలి ప్రతి గ్రామంలో భారతీయ జనతా పార్టీ జెండాని నిలవాలని ఒక దృఢ సంకల్పంతో సారథ్యంపేరు తో రాష్ట్ర వ్యాప్త పర్యటన కి నడుం బిగించారు ఇందులో భాగంగా లో సారథ్యం 2వ విడతలో భాగం గా బాపట్లలో ఆంధ్ర సరస్వతి, సాహితి రుద్రమ్, కళా ప్రపూర్ణ ఆంధ్ర కవయి-ంత్రుల కిరీట మణి ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ గారి విగ్రహం నుండి బాపట్ల జిల్లా అద్యక్షులు బంగారు బాబు గారు, రాష్ట్ర, జిల్లా మరియు ముఖ్య నేతలతో కలిసి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి శోభాయాత్రను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో పార్టీ కార్యకర్తలు తరలివచ్చి నిర్వహించిన శోభాయాత్ర అంగరంగ వైభవంగా సాగింది. కార్యకర్తల ఉత్సాహం బాపట్లలో కొత్త సందడిని సృష్టించింది.



# మొగిలీశ్వర స్వామిని దర్శించుకున్న రాష్ట్ర సాలివాహన కార్పొరేషన్ చైర్మన్ ఈశ్వర్

బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.ఆగస్టు 6

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారు-పాళ్యం మండ లం మొగిలి గ్రామంలో వెలసిన శ్రీకామాక్షి సమేత మొగిలీశ్వర స్వామి వారిని రాష్ట్ర శాలివాహన (కుమ్మరి) కార్పొరేషన్ చైర్మన్ ఈశ్వర్ దర్శించుకోవడం జరిగింది. ఆయనకు ఆలయ అధికారులు మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు గావించి తీర్థప్రసాదాలు అందించారు. ఆస్థాన మండపంలో వేదపండితులు ఆశీర్వదించారు. అనంతరం ఆయనను శాలివాహన కుల సంఘ సభ్యులు సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లా పర్యటనలో భాగంగా మొగిలి కి రావడం జరిగిందని కుమ్మరి వృత్తి తో మానవుల జీవన విధానంలో ముడిపడి ఉందని పుట్టుక నుండి చావు వరకు మనిషి జీవితంతో కుమ్మరి వారు మట్టిని నమ్ముకుని మట్టితో తయారు చేసిన వస్తువులు తో బ్రతుకుతున్నారని

జిల్లాలో శాలివాహన కులస్తుల వృత్తి సంబంధమైన సమస్యలు తెలుకోవడానికి వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

కుమ్మరి కులస్తులు అందరూ కలిసి కట్టుగా ఉండి సమస్యలపై పోరాడాలని నావంతు సహాయసహకారాలు ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ ఈశ్వర్,ఉమ్మడి చిత్తూరు జిల్లా కుమ్మరి(శాలివాహన)సంఘం అధ్యక్షుడు చలపతి,జీ కే సీ కల్యాణ మండపం హరి,గుణశేఖర్,వెంకటాద్రి,గిరిబాబు,రవి,పూర్ణ, ఎన్ ఎస్ టి వి జిల్లా ఇంచార్జ్ బాలాజీ,పాండు,టైలర్ చంద్ర,రాణి,అనురాధ తదితరులు పాల్గొన్నారు





## స్కూల్ విలీనంపై గ్రామస్తులు ఆందోళన






స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

తిరుపతి జిల్లా, శ్రీకాళహస్తి మండలం, వేడం గ్రామంలోని పెద్దమిట్ట కండ్రిక ప్రాథమిక పాఠశాలను మూసివేయడంపై గ్రామస్థులు, తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. దాదాపు 20 మందికి పైగా విద్యార్థులు ఈ పాఠశాలకు వెళ్తున్నారు. పాఠశాలను మూసివేయడం వలన తమ పిల్లలను దూర ప్రాంతాలకు పంపించాల్సి వస్తుందని, ఇది తమకు చాలా కష్టంగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తూ మండల విద్యాధికారి (ఎంఈఓ) కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. చిన్నారుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పాఠశాలను తిరిగి తెరవాలని వారు డిమాండ్ చేశారు. ప్రస్తుతం పాఠశాల మూసివేయడం వలన విద్యార్థులు చదువుకు దూరమయ్యే ప్రమాదం ఉందని, ప్రభుత్వం వెంటనే స్పందించి పాఠశాలను పునఃప్రారంభించాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఎంఈఓ భువనేశ్వరికి వినతిపత్రం అందజేసిన వారిలో పాఠశాల ఛైర్మన్, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు. పాఠశాలను మూసివేయడానికి గల కారణాలను అధికారులు స్పష్టంగా తెలపలేదని, తమ పిల్లల చదువుకు భంగం కలగకుండా చూడాలని తల్లిదండ్రులు అధికారులను వేడుకున్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు. పాఠశాల పునఃప్రారంభం అయ్యే వరకు తమ పోరాటం కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు. ప్రభుత్వం ఈ విషయంలో సానుకూలంగా స్పందిస్తుందని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## బంగారుపాళ్యం మండలంలో యూరియా కోసం రైతుల పడిగాపులు



బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.ఆగస్టు 6

బంగారుపాళ్యం మండల కేంద్రంలోని రైతు భరోసా కేంద్రం వద్ద బుధవారం రైతులు యూరియా కోసం బారులు తీరారు. వర్షాలు సమృద్ధిగా కురుస్తుండడంతో వరి పంటలు వేసిన రైతులు యూరియా కోసం తీవ్రమైన ఎండలో కూడా నిరీక్షించి క్యూలో నిల్చున్నారు. ఉదయం 10:30 అవుతున్నప్పటికీ కూడా రైతు భరోసా కేంద్రంనకు తాళాలు వేసి ఉంచడం కనిపించింది. రైతులు యూరియా కోసం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు అధికారులు స్పందించి బంగారుపాళ్యం మండలం లోని రైతులకు సరిపడా యూరియాని అందించాలని పలువురు రైతులు కోరుతున్నారు

## సీఎం రిలీఫ్ ఫండ్ ను పంపిణీ చేసిన కురుగొండ్ల రామకృష్ణ



స్వర్ణ సాగరం - వెంకటగిరి

తిరుపతి జిల్లా వెంకటగిరి శాసనసభ్యుడు రామకృష్ణ 22మందికి 13 లక్షల 75 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేయడమైనదిఅనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన వెంకటగిరి నియోజకవర్గంలోని పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 22 మందికి 13 లక్షల 75 వేలు రూపాయల ఆర్థిక సహాయాన్ని (CMRF చెక్కులు) పంపిణీ ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడమైనది.

## వెంకటేశ్వర స్వామి కుంభాభిషేకం మహోత్సవంలో నెలవల దంపతులు.......!



స్వర్ణ సాగర (నాయుడుపేట) ఆగస్ట్ 06....

పెళ్లకూరు మండలంలోని రోశనూరు దళితవాడలో నూతనంగా నిర్మించిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం అంగ,రంగ వైభవంగా కుంబాభిషేకం మహోత్సవం నిర్వహించారు. కుంభాభిషేక మహోత్సవంలో పాల్గొన్న సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయ శ్రీ, పార్థసారథి దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు వారిని ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా రోసనూరు టిడిపి నేత దొమ్మరాజు సత్యంరాజు ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయ శ్రీ,పార్థసారథి దంపతులకు శాలువాలు కప్పి,సన్మానించి,పట్టు వస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ ఫలితాలో ప్రతిభ చాటినా వెంకటేష్ కు జనసేనాన్ని థామస్ ఘనసాత్కారం



స్వర్ణ సాగరం కె వి బి పురం:

శుక్రవారం విడుదలైన ఏపీ కానిస్టేబుల్ ఫలితాలలో పెరిందేశం గ్రామానికి చెందిన వి గంగయ్య కుమారుడు వి వెంకటేష్ ప్రతిభ చాటారు. ప్రతిభ చాటినా వెంకటేష్ ను కేవిబీపురం మండల జనసేన పార్టీ అధ్యక్షులు వి థామస్ మరియు అంబేద్కర్ పీపుల్స్ రైట్స్ అసోషియోషన్ పాల్గొన రవిచంద్రన్,రాసా,సెల్వం,వసంతరావు, సతీష్,తోరుమల జాకరయ్య,అనిల్,గణేష్,నాగయ్య,సెల్వముత్తు,ఆనంద, తీతూ, చంద్రపాల్,విజయ్ రాజేష్ ఘనం గా సత్కరించడం జరిగింది.

## బంగారు పాళ్యం లో జరుగు శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకల ఆహ్వాన పత్రికలు ఆవిష్కరించిన ఆర్ ఎస్ ఎస్ కార్యకర్త లు



బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.ఆగస్టు 6

త్రైత సిద్ధాంతం- ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక బంగారుపాళ్యం కమిటీ వారి ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు బంగారుపాళ్యం టౌన్ రాజావీధి లో ఆగస్టు 16 వ తేదీ నుండి 20 తేదీ వరకు 5 రోజులు జరుగును. చివరి రోజు ఊరేగింపు కలదు వేడుకలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలు ను బంగారుపాళ్యం విజ్ఞాన్ స్కూల్ కు ఖండ కార్యక్రమము నకు విచ్చేసిన సీనియర్ ఆర్ ఎస్ ఎస్ నాయకులు రెడ్డప్ప, హరిబాబు లు ఆవిష్కరించారులి. అనంతరం అక్కడ విచ్చేసిన కార్యకర్త లందరికీ ఆహ్వానం పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో త్రైతసిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక-బంగారుపాళ్యం కమిటీ అధ్యక్షుడు, సభ్యులు డి బాలాజీ,ధనుంజయ, వాణిశ్రీ,లత పాల్గొన్నారు

స్వర్ణసాగరం
RNI No : APTEL/2020/15905
జాతీయ తెలుగు దినపత్రిక



## కాకాని గోవర్ధన్ రెడ్డి తో ములకత్ లో కలిసి న రామ్ కుమార్ రెడ్డి, మాజీ మంత్రి సురేష్



స్వర్ణ సాగరం - వెంకటగిరి

వెంకటగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి , మాజీ మంత్రివర్యులు ఆదిమూలపు సురేష్ అక్రమ కేసులలో అరెస్టు అయిన మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి తో నెల్లూరు సబ్ జైల్ నందు మలాకత్ లొ కలవడం జరిగింది

రాంకుమార్ రెడ్డి తో అధిమూలపు సురేష్ భేటీ

వెంకటగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త శ్రీ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి తో నెల్లూరులోని నేదురుమల్లి నివాసంలో అక్రమ కేసులలో అరెస్ట్ అయిన కాకాని గోవర్ధన్ రెడ్డి తో మలాకత్ కు విచ్చేసిన మాజీ మంత్రివర్యులు శ్రీ ఆదిమూలపు సురేష్ భేటీ అయ్యారు. అంతకుముందు తమ నివాసం కు విచ్చేసిన శ్రీ ఆదిమూలపు సురేష్ ని నేదరుమల్లి రామ్ కుమార్ రెడ్డి శాలువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు.

## ఘనంగా సాగర్ జన్మదిన వేడుకలు



### కార్యక్రమంలో మిత్రులు బంధువులు

ఐరాల ఆగస్టు 6 స్వర్ణసాగరం

ఘనంగా సాగర్ జన్మదిన వేడుకలు, బుధవారం సాగర్ జన్మదిన వేడుకలను చిన్ననాటి మిత్రులు బంధువులు మిత్రుడు సాగర్ కి కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి ఆశీస్సులతో జన్మదిన శుభాకాంక్షలు, ఉద్యోగరీత్యా అధికారుల చే పలు అభినందనలు అందుకుంటూ, మిత్రులచే తనకంటూ ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకొని ,బంధువులతో నేనున్నాను అని భరోసా కల్పిస్తూ, అందరూ బాగుండాలి అందులో నేనుండాలి అనే సంకల్పంతో ముందుకు నడుస్తున్న మనసున్న సాగర్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు, అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన మిత్రుల ఆహ్వానం మేరకు తన స్వగ్రామం కార్యక్రమంలో పాల్గొని కేక్ కట్ చేసి మిత్రులకు బంధువులకు అందరికీ పంచిపెట్టారు, అనంతరం పలువురు గజమాల, దుశ్యాలవ లతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు .

## వినాయక చవితి ఉత్సవాలకు అనుమతి తప్పనిసరి.




స్వర్ణ సాగర్ బుచ్చినాయుడుకండ్రిగ:

మండలంలో వినాయక చవితి పురస్కరించుకొని మండపాలు ఏర్పాటు చేసే ఉత్సవ కమిటీ సభ్యులు తప్పనిసరిగా స్థానిక పోలీసుల అనుమతి తీసుకోవాలని బుచ్చినాయుడు కండ్రిగ సీఐ తిమ్మయ్య, ఎస్ఐ విశ్వనాథనాయుడు, ట్రైనీ ఎస్సై సుధీర్ రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో మండలంలోని గ్రామాల్లో వినాయక చవితి మండపాలు ఏర్పాటుపై ప్రభుత్వ నిబంధనలను గురించి ముందుస్తు హెచ్చరిక చేశారు. ఈ సందర్భంగా సీఐ తిమ్మయ్య మాట్లాడుతూ వినాయక మండపాల వద్ద తాతాల్కిక అగ్నిమాపక, ఎలక్ట్రికల్ ప్రమాదాల నివారణ పరికరాలను అందుబాటులో ఉంచాలని వారి కోరారు. విగ్రహం ఊరేగించే సమయంలో రోడ్లపై ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఊరేగించాలని తెలిపారు. విగ్రహం విద్యుత్ వైర్లు తగలకుండా చూసుకోవాలని, విగ్రహ నిమజ్జనంలో ఈతరానివారు విగ్రహంతోపాటు, నీళ్లలోకి దిగకుండా ఉత్సవ కమిటీ తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఉత్సవాల్లో మద్యం సేవించటం, డీజే పెట్టకూడదని, బాణాసంచా పేల్చకూడదన్నారు. విద్యుత్ దీపాలంకరణ చేపట్టే వారు అనుమతి తప్పని సరిగా తీసుకోవాలని, నిబంధనలు ఉల్లంగించి విగ్రహాల వద్ద విద్యుత్ దీపాలు వేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సంస్కృతిక కార్యక్రమాలు తప్ప ఇతర కార్యక్రమాలు చేయకూడదని తెలిపారు. విగ్రహాల అనుమతి పోలీసు, ట్రాన్స్కో, యిరిగేషన్, ఫైర్, రెవెన్యూ, ఎంపీడీఓ సిబ్బంది కలసిన సింగిల్ విండో ద్వారా ఇవ్వబడుతుందన్నారు. నిబంధనలను ఉల్లంగిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్లు, తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ జాతరకు ఏర్పాట్లు



పెళ్లకూరు స్వర్ణ సాగరం ఆగస్టు 6.

మండలంలోని చెంబేడు గ్రామంలో నూతనంగా నిర్మించిన గంగమ్మ తల్లి ఆలయ విగ్రహ ప్రతిష్ట కుంబాబిషేక వేడుకలకు వన్ ఇయర్ పాటు పూర్తి చేశారు. బుధవారం నుండి మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు గ్రామ పెద్దలు తెలియచేసారు. మొదటి రోజు గురువారం సాయంత్రం గణపతి పూజ, పుణ్యాహవచనం, దీక్షరాదణ, పంచవ్యప్రసన, అఖండ దీప ప్రజ్వలన, యాగశాల ప్రవేశము, వాస్తు హెూమం, వాస్తు బలి శుక్రవారం అంకురార్పణ, క్షేత్రపాలక యోగిని, నవగ్రహవాస్తు శనివారం గర్తన్యాసం, జీలన్యాసం, రత్నన్యాసం, బీజన్యాసం, విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు జరగనున్నాయి. కుంభాబిషేక మహెూత్సవానికి గంగమ్మ తల్లికి మూడు రోజులు పాటు ప్రత్యేకమైన పూజలు చేయనున్నారు.

## భారతీయ జనతా పార్టీ “సారథ్యం ర్యాలీ మరియు సభ” - తిరుపతి, ఆగస్టు 12




స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆగస్టు 12న తిరుపతిలో జరగనున్న “సారథ్యం ర్యాలీ మరియు సభ” కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పి.వి.ఎన్. మాధవ్ నాయకత్వంలో జరిగే ఈ కార్యక్రమానికి అందరూ తరలిరావాలని కోరారు. రాష్ట్ర కార్యదర్శి శ్రీ కోలా ఆనంద్ ఈ కార్యక్రమం గురించి శ్రీకాళహస్తిలోని మధులాడ్జి వద్ద నియోజకవర్గ కార్యకర్తలతో, నాయకులతో, బూత్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో శ్రీకాళహస్తి నియోజకవర్గానికి చెందిన భారతీయ జనతా పార్టీ బూత్ కమిటీ సభ్యులు, శక్తి కేంద్రాల కమిటీ సభ్యులు, వివిధ మోర్చాలకు చెందిన కమిటీ సభ్యులు, మండల కమిటీ సభ్యులు, మండల ఇంచార్జీలు, జిల్లా మరియు రాష్ట్ర స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆగస్టు 12వ తేదీన తిరుపతిలో రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పి.వి.ఎన్. మాధవ్ ఆధ్వర్యంలో జరగనున్న భారీ ర్యాలీ మరియు సభను విజయవంతం చేయాలని రాష్ట్ర కార్యదర్శి శ్రీ కోలా ఆనంద్ పిలుపునిచ్చారు. ఈ “సారథ్యం సభ” రానున్న సార్వత్రిక ఎన్నికలలో ప్రజాప్రతినిధులను తీర్చిదిద్దేందుకు దోహదపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కావున, ప్రతి ఒక్కరూ తిరుపతిలో జరిగే ఈ భారీ ర్యాలీ మరియు సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీ కోలా ఆనంద్, రాష్ట్ర సభ్యురాలు శ్రీమతి కండ్రిగ ఉమ, జిల్లా మాజీ అధ్యక్షులు శ్రీ చంద్రప్ప, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ బీడీ బాలాజీ, స్పోక్స్ పర్సన్ శ్రీ కొండేటి గోపాల్, మండల ఇంచార్జీలు శ్రీ తలారి నాదముని రెడ్డి, శ్రీ ఎం.వి.ఎస్. ప్రసాద్, అధ్యక్షులు శ్రీ వేదం కృష్ణయ్య, శ్రీ పూజారి ప్రేమ్ కుమార్ రెడ్డి, శ్రీ బాగీర్తి వెంకటేష్, శ్రీ ఆర్. హరీష్ రెడ్డి, శ్రీ తిరుమలశెట్టి నరేష్ తదితరులు పాల్గొన్నారు. నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.






## పచ్చిరొట్ట ఎరువుల వాడకం భూమికి ఆరోగ్యం




స్వర్ణ సాగరం బుచ్చినాయుడు కండ్రిగ

మండలం లోని కాటూరు గ్రామ పంచాయతీలో పీఎం ఆర్కే వి వై పథకం కింద జిల్లా వనరుల కేంద్రం తిరుపతి వారిచే రైతు శిక్షణా కార్యక్రమం బుధవారం నిర్వహించారు .. ఈ కార్యక్రమములో జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి వేణుగోపాలరావు మాట్లాడుతూ, పచ్చిరొట్ట ఎరువుల వాడకం భూమి ఆరోగ్యాన్ని కాపాడడమే కాకుండా, నేల నీటిని నిలుపుకునే సామర్థ్యాన్ని పెంచడమే కాకుండా, దిగుబడిని కూడా పెంచుతుందని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో బి ఎన్ కండ్రిగ మండల వ్యవసాయ అధికారి శ్రీ షణ్ముగం గారు మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ప్రస్తుతం అమలు చేస్తున్న వివిధ పథకాల గురించి మరియు పంటల బీమా పథకం గురించి వివరించారు. , ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, లావణ్య, జిల్లా వనరుల కేంద్రం ఏఈఓ రవిప్రసాద్ మరియు వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలి




స్వర్ణ సాగరం బుచ్చినాయుడు కండ్రిగ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న విద్యా శక్తి కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రమణయ్య ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి మని సుబ్రహ్మణ్యం తనిఖీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరగబోవు ఫార్మేట్ అసెస్మెంట్ పై ప్రశ్నాపత్రి శైలను విద్యార్థులకు తెలియపరిచారు. అనంతరం డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకాన్ని పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేపట్టారు. అనంతరం స్థానిక నీర్పాకోట వైసీ కాలనీలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఫార్మేట్ పై పలు రకాల సూచనలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాసులు, ధనుంజయులు తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా పల్లి చెరువులో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు



స్వర్ణసాగరం తవణంపల్లి ఆగస్టు-6

తవణంపల్లి మండలం పల్లిచెరువు గ్రామం అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా తవణంపల్లి మండల వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక వైద్య సిబ్బందితో కలిసి తల్లిపాల వారోత్సవం కార్యక్రమాలపై గ్రామంలో తల్లి ముర్రుపాలు గూర్చి వివరిస్తూ పుట్టిన గంటలో పై బిడ్డకు తల్లిపాలు తాగించాలి, తల్లి ముర్రుపాలు బిడ్డకు మొదటి టీకా వంటిదని పౌష్టిక ఆహారం గూర్చి గర్భిణీ స్త్రీలు బాలింతలకు వివరించారు. మరియు ఆరోగ్య ముందు జాగ్రత్త చర్యలు వ్యక్తిగత శుభ్రత పరిశుభ్రత పరిసరాలు పరిశుభ్రత మంచి పౌష్టిగా ఆహారమున తీసుకోవాలని వైద్య ఆరోగ్య సిబ్బందులు తెలియజేయ ఆరోగ్య సూత్రాలను పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్అసిస్టెంట్ ఎం.జీవకల సిహెచ్ఓ కె. సుధీర్, ఏఎన్ఎం ఈ. హేమ, అంగన్వాడి టీచర్ ఏ. రెడ్డమ్మ, ఆశ కార్యకర్తలు భువనేశ్వరి, సుజాత, శ్రీదేవి కార్యకర్తలు పాల్గొన్నారు.

## పొలం పిలుస్తోంది కార్యక్రమం....




స్వర్ణసాగరం తవణంపల్లి ఆగస్టు-6

నల్లిసెట్టిపల్లి గ్రామంవివిధ పంటలలో ఎరువుల యాజమాన్యం గురించి వివరించడం జరిగింది.. నత్రజని ఎరువులను (యూరియా) ఎక్కువ వాడడం వల్ల కలుగు దృష్ప్రయోజనాలను మరియు సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువుల, నానో యూరియా నానో డి ఎ పి వాడడం కలుగు ప్రయోజనాలను వివరించడం జరిగింది. ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన పథకం కింద వరి,రాగి,కంది పంటల కు భీమా పథకం అమలు చేస్తున్నారని తెలపడం జరిగింది. పాల్గొన్నవాళ్లు... మండల వ్యవసాయ అధికారి జి. ప్రవీణ్ మరియు వ్యవసాయ విస్తరణ అధికారిని శ్రీమతి వందన మరియు రైతులు పాల్గొన్నారు.

స్వర్ణసాగరం



# కూటమీ ప్రభుత్వంలో ప్రతి ఇంటికి సంక్షేమ,అభివృద్ధి.

### మాజీ వార్డు మెంబర్,ఎన్. ఎస్.ఆర్ కాలనీ టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్ నక్కినబోయిన నాగరాజు.



స్వర్ణసాగరం (నాయుడుపేట)ఆగస్ట్06.

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం ప్రతి ఇంటికి అభివృద్ధి,సంక్షేమ పథకాలను అందజేస్తుందని బుధవారం మాజీ వార్డ్ మెంబర్,ఎన్.ఎస్.ఆర్ కాలనీ టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ నక్కిన బోయిన నాగరాజు అన్నారు.ఈ సందర్భంగా సులూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ ఆదేశాల మేరకు,మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం సూచనలతో నాయుడుపేట పట్టణంలోని 2వ వార్డు ఎన్ఎస్ఆర్ కాలనీ పలు ప్రాంతాల్లో కరపత్రాలను చేత పట్టుకొని ఇంటింటికి వెళ్లి వారికి అందజేసి కూటమి ప్రభుత్వం అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న సంక్షేమ,అభివృద్ధిలో ముందంజలో ఉందని తెలిపారు.ఎన్టీఆర్ భరోసా, మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు,తల్లికి వందనం ఈపథకాలను వివరించారు. అలాగే ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం చేయవచ్చు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వెంకట కృష్ణయ్య,కళ్యాణ్, ఇంద్రసేనారెడ్డి, రమణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

# అరగొండ అపోలో హాస్పటల్ వారిచే జనరల్ మెడికల్ క్యాంప్



స్వర్ణసాగరం తవణంపల్లి ఆగస్టు-6

తవణంపల్లి మండల పరిధిలోని నలిశెట్టిపల్లి పంచాయతీ నల్లి శెట్టిపల్లి గ్రామంలో బుధవారం అపోలో ఆసుపత్రి వారిచే జనరల్ మెడికల్ క్యాంప్ జరిగింది. ఈ సందర్భంగా పంచాయతీలోని గ్రామ ప్రజలకు అన్ని వ్యాధుల పైన అవగాహన పరీక్షలు నిర్వహించి ఎంపికైన వ్యాదిగ్రస్తులను అరగొండ అపోలో ఆసుపత్రి నందు వైద్య సిహెచ్లో అందిస్తున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా మొత్తం 75 మంది పాల్గొన్నారు. ఐదు మందిని అపోలో ఆసుపత్రికి రిఫరల్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అరగొండ అపోలో ఆసుపత్రి వైద్యులు మాట్లాడుతూ మండలంలోని మారుమూల గ్రామంలోని ప్రజలు చికిత్స నిమిత్తం 10 కిలోమీటర్లు వెళ్లడం జరుగుతున్నది కాబట్టి, అపోలో ఆసుపత్రి వారిచే జనరల్ మెడికల్ క్యాంప్ ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందించడం ఉద్దేశంతో అరగొండ అపోలో ఆసుపత్రి వైద్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వనిత డాక్టర్ కృష్ణ డాక్టర్ అన్స్ పి .ఆర్. ఓ. కామ్రుద్దీన్ అపోలో ఆసుపత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం- వైసీపీ ఇంచార్జి దద్దాల

కనిగిరి స్వర్ణ సాగరం ఆగస్టు 06




పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నిక ముంగిట ఓటమి భయంతో బరితెగించి నల్లగొండువారిపల్లెలో బీసీ నేత,ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, వైయస్ఆర్సీపీ నేత వేల్పుల రాముతో పాటు పలువురు పార్టీ నాయకుల మీద టీడీపీ వారు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని కనిగిరి నియోజకవర్గం వైయస్ఆర్సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు.జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో ఓడిపోతారనే భయంతో మా నాయకుల మీద దాడి చేస్తున్నారని, కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని పట్టపగలే ఖూనీ చేస్తోందని ఆయన ధ్వజమెత్తారు.ప్రజలకు ఏమి చేయాలి, రాష్ట్రాన్ని ఎలా అభివృద్ధి చేయాలనే ఆలోచన పక్కన పెట్టి రెడ్ బుక్ పాలన నడిపిస్తున్నారు కూటమి ప్రభుత్వంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.బీసీ వర్గానికి చెందిన ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పై దాడికి దిగడం దారుణమని, ఒక శాసనమండలి సభ్యుడికి పోలీసులు కనీస భద్రత కల్పించలేరా? అని ఆయన ప్రశ్నించారు.వాహనాలు ధ్వంసం చేసి,పెట్రోల్ పోసి నిప్పంటిస్తామంటూ అరాచకం సృష్టించారంటూ ఆయన మండిపడ్డారు.పులివెందుల లో శాంతి భద్రతలను కాపాడేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ తక్షణం చర్యలు తీసుకోవాలని ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# శాంతిపురం మండలం ప్రజలకు ఎమ్మార్వో సూచన హెచ్ పి గ్యాస్ ధర 887 రూపాయలు మాత్రమే

### శాంతిపురం మండల ప్రజలకు మేలుకోవాలని సూచించిన ఎమ్మార్వో శివయ్య

శాంతిపురం స్వర్ణసాగరం న్యూస్

శాంతిపురం మండలంలో రోజు రోజుకి చాలా అధ్వానంగా మారుతున్న రాళ్ళబుదుగురు హెచ్.పీ గ్యాస్ సిలిండర్ల సప్లై శాంతిపురం మండలంలో చాలా వరకు వేల సంఖ్యలో హెచ్ పి గ్యాస్ వినియోగదార్లు ఉన్నారు. ఈ వినియోగదారులకు హెచ్ పి గ్యాస్ వారు సరిగా సప్లై అందించడం లేదు. అని దీనిపై ప్రజలు కూడా తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాలలోకి వారము పది రోజులు అయినా కూడా గ్రామాలలోకి గ్యాస్ సిలిండరులు సప్లై ఇవ్వడం లేదు. ప్రభుత్వ రూల్స్ ప్రకారం గ్యాస్ గోడౌన్ నుండి 20 కిలోమీటర్ల వరకు వినియోగదారుల దగ్గర ఎటువంటి డెలివరీ చార్జీలు డబ్బులు వసూలు చేయరాదు , సిలిండర్ల రేట్లు కూడా డెలివరీ చార్జీల పేరుతో ఇష్టానుసారంగా వసూలు చేస్తూ ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నారు. హెచ్.పీ గ్యాస్ రాళ్ళబుదుగురు వారు ఏజెన్సీ పెట్టినప్పుడు నుండి శాంతిపురం ప్రజల దగ్గర నుండి అధికంగా డబ్బులు వసూలు చేస్తూ ఇష్టానుసారంగా నిలువు దోపిడీ చేస్తున్నారు. కంప్లైంట్ ఇచ్చిన వారిని గ్యాస్ ఏజెన్సీ వాళ్ళు బెదిరింపులకు పాల్పడుతున్నారు. 83



రూపాయల వరకు అదనంగా వసూలు చేస్తూ 887 రూపాయలకు బదులు 950 రూపాయలు గ్యాస్ ఏజెన్సీ వాళ్ళు వసూలు చేస్తున్నారు , గ్రామాల్లో ప్రజలకు సిలిండర్లు సప్లై ఇవ్వకపోగా అక్కడక్కడ వీళ్లకు బ్లాక్ అమ్మే వ్యక్తులను కాంటాక్ట్ లో పెట్టుకొని వాళ్లకు మాత్రం సిలిండర్లు ఇచ్చి వినియోగదారులకు సిలిండర్లు అయిపోయింది అని చెప్పి గ్యాస్ బండి డ్రైవర్లు కూడా వెళ్ళిపోతున్నారు. దీనిపై అధికారులు కూడా నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తూ ఇన్ని సంవత్సరాల నుండి చర్యలు తీసుకోవడం లేదు. ఈమధ్య పిజిఆర్ఎస్ ద్వారా శాంతిపురం మండల తహసిల్దారు శివయ్య కు కంప్లైంట్ ఇచ్చినందు వలన సదరు కంప్లైంట్ ఇచ్చిన మూడు రోజులకే గ్యాస్ ఏజెన్సీ విచారణ జరిపించారు, గ్యాస్ వాళ్ళు ఇచ్చిన స్టేట్మెంట్ను ఏమిటంటే మేము అధికంగా డబ్బులు వసూలు చేయలేదని 887 రూపాయలకే సిలిండర్ డెలివరీ చేస్తున్నామని మేము ప్రజలను మోసం చేయలేదని ఎమ్మార్వో కి వాంగ్మూలం ఇచ్చారు, ఈ వాంగ్మూలం ప్రకారం శాంతిపురం మండలం తహసీల్దారు శివయ్య , వీఆర్వో బాబు గ్యాస్ వాళ్ళు ఇచ్చిన వాంగ్మూలం ప్రకారం శాంతిపురం వీఆర్వో బాబు ఎమ్మార్వో శివయ్య 887కు సిలిండర్లు సప్లై చేస్తున్నట్టుగా స్టేట్మెంట్ ఇచ్చారు, 887 రూపాయల కంటే అదనంగా డబ్బులు వసూలు చేస్తే గ్యాస్ ఏజెన్సీ పై చర్యలు తీసుకుంటామని ఎమ్మార్వో శివయ్య హెచ్చరించారు కావున శాంతిపురం మండల ప్రజలు కూడా ఇక నుండి గ్యాస్ ఏజెన్సీ వాళ్లకు సిలిండర్ తీసుకునే సమయంలో బిల్లులో ఉన్న రేటు ప్రకారం మాత్రమే డబ్బులు చెల్లించాలని. గ్యాస్ వినియోగదారులు గ్యాస్ తీసుకోవాలని డెలివరీ బాయ్స్ డబ్బులు కోసం బెదిరించిన దురుసుగా ప్రవర్తించిన మీరు అధికారుల దృష్టికి తీసుకొని వచ్చిన ఎడల వారిపై తగు చర్యలు తీసుకుంటామని తహసీల్దారు ప్రజలకు తెలియజేయడం జరిగింది

# కొత్త అక్రిడేషన్లు ఏపీఎంఎఫ్ ప్రధాన కార్యదర్శి ఢిల్లీ బాబు రెడ్డి పోరాట ఫలితమే

### ఆమోదించిన రాష్ట్ర క్యాబినెట్

### సీఎం నారా చంద్రబాబు నాయుడు కు ధన్యవాదాలు తెలిపిన ఢిల్లీ బాబు రెడ్డి

రేణిగుంట స్వర్ణ సాగరం ఆగస్టు06

రాష్ట్రంలో ఉన్న వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ త్వరలోనే కొత్త అక్రిడేషన్ కార్డులు ఇస్తామని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి హామీ ఇచ్చారు. దీనికి సంబంధించిన ప్రక్రియ అంతా పూర్తయిందని త్వరలోనే కొత్త అక్రిడేషన్ కార్డులు మంజూరు చేస్తామని ఆయన చెప్పారు. ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఢిల్లీ బాబు రెడ్డి జర్నలిస్టుల అక్రిడేషన్ సమస్యను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి పలు సందర్భాల్లో చర్చించారు. రాష్ట్రంలోని జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని అక్రిడేషన్ త్వరగా మంజూరు చేయాలని పలుమార్లు ముఖ్యమంత్రికి వినతి పత్రాలు సమర్పించారు.



ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల డిమాండ్స్ డే జరిగింది. ఈ సందర్భంగా విజయవాడలోని క్యాంప్ కార్యాలయంలో మంత్రి పార్థసారధిని ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి ఢిల్లీ బాబు రెడ్డి పలువురు జర్నలిస్టులు మంత్రిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ తమ ప్రభుత్వం జర్నలిస్టుల విషయంలో పూర్తి సానుకూలతతో ఉందని, జర్నలిస్టుల సమస్యల పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సానుకూల దృక్పథంతో ఉన్నారని అన్నారు. జర్నలిస్టుల జర్నలిస్టుల సమస్యలన్నిటిని పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల విషయ క్యాబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన అక్రిడేషన్లను ఇప్పటివరకు కూటమి ప్రభుత్వం పొడిగిస్తూ వచ్చిందన్నారు. అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, విశ్రాంతి జర్నలిస్టులకు పెన్షన్ పథకాన్ని అమలు చేయాలని, ప్రమాద బీమా పథకాన్ని పునరుద్ధరించాలని, ఇతర పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని మంత్రికి వినతి పత్రం వినతి సమర్పించారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించి సమస్యలన్నిటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ పోరాట ఫలితంతో రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ మంజూరుకు క్యాబినెట్ ఆమోదం తెలపడంతో ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి ఢిల్లీ బాబు రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

# వెనుకబడిన తరగతుల బాలికల వసతి గృహ మును ఆకస్మికంగా తనికి



### మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

కనిగిరి స్వర్ణ సాగరం ఆగస్టు 06



విద్యార్థులుకు నాణ్యమైన ఆహారం మెనూ ప్రకారం పెట్టాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు.బుధవారం కనిగిరి పట్టణంలోని శివనగర్ కాలనీ లోని వెనుకబడిన తరగతుల బాలికల వసతి గృహమును మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.అనంతరం ఆయన విద్యార్థులతో మమేకమై వసతి గృహంలో భోజన సదుపాయము, వసతి సదుపాయము మరియు మెనూ అమలు గురించి బాలికలను అడిగి తెలుసుకున్నారు. బాలికతో పాటు కూర్చుని భోజనము రుచి చూసి సంతృప్తి వ్యక్తపరిచినారు.గతంలో ప్రభుత్వం బాలికలకు సానిటరీ ప్యాడ్స్ ఇచ్చేవారిని ప్రస్తుతము ఇవ్వడం లేదని బాలికలు తెలిపినారు చైర్మన్ స్పందిస్తూ పై అధికారులతో మాట్లాడి ప్యాడ్స్ సరఫరా చేసే విధంగా చేస్తామని అలా కాని పక్షంలో దాతల ద్వారా శానిటేషన్ ప్యాడ్స్ సరఫరా చేయిస్తామన్నారు.అలాగే వసతి గృహము చాలా పురాతనమైనందున మరమత్తులకు నోచుకాలేదని మరియు రంగులు కూడా వేసి చాలా కాలమైనందున గోడలు మొత్తం పాచిపట్టి అసహ్యంగా విన్నవి కావున అధికారులు వెంటనే స్పందించి మరమ్మతులు చేయించి, రంగులు వేయించే విధముగా చర్యలు తీసుకునే విధంగా చేస్తామన్నారు.

చైర్మన్ పరిశీలనలో వసతి గృహ ప్రాంగణంలో ఉపయోగంలో లేని నాలుగు పురాతన భవన గదులు ఉన్నట్లుగా గుర్తించి చదురు గదులు గతంలో బీసీ సోషల్ వెల్ఫేరు అధికారులు ఉపయోగించుకునే వారిని గదులు చాలా కాలంగా నిరుపయోగంలో ఉన్నందున ఆ గదులలో దుర్గంధము తో హాస్టల్ బాలికలు చాలా ఇబ్బంది పడుతున్నారు అని దాని వలన దోమలు క్రిమి కీటకాలు వస్తుందని కావున అధికారులు వెంటనే స్పందించి చదురు సదరు ఉపయోగలు లేని గదులను ఉపయోగించిన విధముగా పూర్తిచేసి ఉపయోగంలో తెస్తారని కోరినారు. ఈ విషయంపై పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి స్థానిక శాసనసభ్యులతో సంప్రదించి వెంటనే చర్యలు తీసుకునే విధంగా పని చేస్తామన్నారు.చైర్మన్ తో పాటు వెల్ఫేర్ ఆఫీసర్ సుజాత పాల్గొన్నారు.

# పరిసరాలు పరిశుభ్రముగా ఉంచుకోవాలి





### మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

కనిగిరి స్వర్ణ సాగరం ఆగస్టు 06

పరిసరాలు పరిశుభ్రముగా ఉంటేనే ఆరోగ్య వంతులుగా ఉంటామని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. బుధవారం కనిగిరి పట్టణంలోని 2వ వార్డులోని శివనగర్ కాలనీలో పారిశుధ్య పనులను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షా కాలంలో దోమలు వృద్ధి చెంది సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, ప్రతిఒక్కరూ వ్యక్తిగత శుభ్ర తతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని చెప్పారు. ముఖ్యంగా మలేరియా, డెంగ్యు, అతిసారపై అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కాలువలతో పాటు ప్రధాన గెడ్డల్లో పూడికలు తొలగించాలని పారిశుధ్య కార్మికులు కు ఆదేశించారు. వర్షాలకు ప్రధాన కాలువల్లో కొండల నుంచి వచ్చే నీటికి వ్యర్థాలు అడ్డు పడకుండా ఎప్పటికప్పుడు వ్యర్థాలను తొలగించాలని మున్సిపల్ కార్మికులుకు చూచించ్చారు.అనంతరం పారిశుధ్య కార్మికులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఇంటి నుంచి క్లాప్ వాహనాల ద్వారా తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సచివాలయం శానిటరీ సిబ్బంది మున్సిపల్ కార్మికులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహణ

కనిగిరి స్వర్ణ సాగరం ఆగస్టు 06



ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్ గారు ఆదేశాల మేరకు కనిగిరి డిఎస్పి పి సాయి ఈశ్వర్ యశ్వంత్ గారి ఆధ్వర్యంలో కనిగిరి షేక్ ఖాజావలి కనిగిరి ఎస్సై టి శ్రీరామ్ కనిగిరి టౌన్ లోని ఆక్స్ఫర్డ్ జూనియర్ కాలేజీ లోని విద్యార్థిని విద్యార్థులకు మరియు జనని కుట్టు మిషన్ మహిళా కేంద్రంలో మహిళలతో సమావేశమై మహిళలు మరియు బాలికలపై జరుగుతున్న లైంగిక నేరాలపై, రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు -తీసుకోవలసిన జాగ్రత్తలు , గుడ్ టచ్ -బ్యాడ్ టచ్ వంటి అంశాలపై అవగాహన కల్పిస్తూ ,అవే విషయాలను వారి తల్లిదండ్రులకు తెలియజేయాలని సూచించడమైనది.

స్వర్ణసాగరం





# నేను ఆ యాప్స్ మాత్రమే ప్రమోట్ చేశా.. బెట్టింగ్‌వి కాదు!

'నేను కేవలం గేమింగ్ యాప్స్ మాత్రమే ప్రమోట్ చేశాను, బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేయలేదు' అంటున్నాడు హీరో విజయ్ దేవరకొండ గేమింగ్ యాప్స్ ప్రమోషన్స్‌లో భాగంగా చేసిన కాంట్రాక్ట్, తీసుకున్న డబ్బు.. సహా అన్ని వివరాలను ఈడీ(ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్) అధికారులకు ఇచ్చానని తెలిపాడు. బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసిన పలువురు సెలబ్రిటీలపై ఈడీ కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే! ఈ కేసులో విచారణకు రమ్మంటూ విజయ్ దేవరకొండకు ఈడీ నోటీసులు పంపింది. ఈ క్రమంలోనే బుధవారం ఆయన ఈడీ ఎదుట హాజరై అధికారులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. సుమారు నాలుగు గంటలపాటు హీరోను విచారించారు. విచారణ అనంతరం విజయ్ మీడియాతో మాట్లాడాడు. బెట్టింగ్ యాప్ కేసులో నా పేరు రావడంతో విచారణకు పిలిచారు. కానీ నేను బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేయలేదు. గేమింగ్ యాప్స్ మాత్రమే ప్రమోట్ చేశాను.

విచారణకు సహకరించా..

23 అనేది గేమింగ్ యాప్. చాలా రాష్ట్రాల్లో గేమింగ్ యాప్స్ లీగల్. వీటికి జీఎస్టీ, ట్యాక్స్, అనుమతులు, రిజిస్ట్రేషన్.. ఇలా అన్నీ ఉంటాయి. ఈ గేమింగ్ యాప్స్.. ఐపీఎల్, కబడ్డీ, వాలీబాల్ టోర్నమెంట్స్‌కు కూడా స్పాన్సర్ చేస్తున్నారు. నేను ప్రమోట్ చేసిన A23 యాప్ అనేది తెలంగాణలో ఓపెన్ అవ్వదు. నా బ్యాంకు ఖాతాలు, లావాదేవీలకు సంబంధించిన పత్రాలన్నింటినీ ఈడీకి ఇచ్చాను. అధికారుల విచారణకు సహకరించాను అని పేర్కొన్నాడు.



# నేను రాజకీయాలకు చాలా దూరంగా ఉన్నా.. అయినా..

నేను రాజకీయాలకు చాలా దూరంగా ఉన్నా.. అయినా.. కొందరు నాపై అకారణంగా విమర్శలు చేస్తున్నారు .. ఆ విమర్శలకు నేను చేసిన మంచి పనులే జవాబు.. అంటూ మెగాస్టార్ చిరంజీవి పేర్కొన్నారు.. సోషల్ మీడియాలో వచ్చే ట్రోల్స్‌పై తాను మాట్లాడకపోయినా తాను చేసిన మంచి మాట్లాడుతుందని అగ్ర కథానాయకుడు చిరంజీవి చెప్పుకొచ్చారు.. ఫీనిక్స్ ఫౌండేషన్ భాగస్వామ్యంతో ఏర్పాటుచేసిన బ్లడ్ డొనేషన్ డ్రైవ్‌కు మెగాస్టార్ చిరంజీవి, తేజా సజ్జా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిరంజీవి పలు కీలక వ్యాఖ్యలు చేశారు. తాను రాజకీయాలకు దూరంగా ఉంటున్నప్పటికీ కొందరు తనపై ఆకారణంగా నోరు పారేసుకుంటున్నారని అన్నారు. ఇటీవల ఓ నాయకుడు తనపై విమర్శలు చేస్తే ఆ ప్రాంతానికే చెందిన మహిళ ఎదురు తిరిగిందన్నారు. ఆ వీడియో చూసి సదరు మహిళ గురించి వాకబు చేస్తే చిరంజీవి బ్లడ్ బ్యాంక్ ద్వారా ఆవిడ బిడ్డ ప్రాణం నిలబడిందని తెలిసిందన్నారు. ఎప్పుడైనా మనం చేసే పనులే మాట్లాడుతుంటాయంటూ చిరంజీవి వివరించారు. ఒక జర్నలిస్ట్ మూలంగా తనకు బ్లడ్ బ్యాంక్ పెట్టాలనే ఆలోచన వచ్చిందని ఆయనకు ఎప్పటికీ రుణపడి ఉంటానని చిరంజీవి పేర్కొన్నారు. ఆయన రాసిన ఆర్టికల్ చదివిన తర్వాతే తనకు బ్లడ్ బ్యాంక్ పెట్టాలనే.. ఈ ఆలోచన వచ్చిందన్నారు. ఆయనను ఇప్పటివరకూ చూడలేదు కానీ, ఎప్పుడూ గుర్తుచేసుకుంటూనే ఉంటానని చిరంజీవి అన్నారు. ఒకప్పుడు చిరంజీవి బ్లడ్ బ్యాంక్ ద్వారా ఆమె బిడ్డ ప్రాణాలు నిలిచాయని.. అందుకే.. ఆమెకు తానంటే గౌరవమని.. ఆ మాటలు విని తన హృదయం ఉప్పొంగిందంటూ చిరంజీవి పేర్కొన్నారు. అందుకే తాను ఎప్పుడూ సోషల్ మీడియాలో వచ్చే ట్రోల్స్ అలాగే.. దేనికీ.. స్పందించనంటూ పేర్కొంటున్నారు. ఈ సందర్భంగా చిరంజీవి బ్లడ్ డొనేట్ చేసిన వారందరినీ అభినందించారు. కాగా.. గతంలో ప్రజారాజ్యం పార్టీని స్థాపించిన మెగాస్టార్ చిరంజీవి.. ఆ తర్వాత పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేశారు. అనంతరం రాజ్యసభ సభ్యుడిగా.. కేంద్ర మంత్రిగా పనిచేశారు. ఆ తర్వాత చాలా ఏళ్ల నుంచి రాజకీయాలకు దూరంగా ఉన్న విషయం తెలిసిందే..



# అనుష్క ఈజ్ బ్యాక్.. ఘాటి ట్రైలర్ మాములుగా లేదుగా..

బాహుబలి సినిమాతో పాన్ ఇండియా లెవల్లో క్రేజ్ సొంతం చేసుకుంది అనుష్క. కానీ ఈ సినిమా తర్వాత ఇండస్ట్రీలో సైలెంట్ అయ్యింది. చాలా కాలం సినిమాలకు దూరంగా ఉన్న స్వీటీ.. ఇటీవల మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి సినిమాతో అడియన్స్ ముందుకు వచ్చింది. ఈ చిత్రానికి పాజిటివ్ టాక్ వచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఘాటి సినిమాతో మరోసారి థియేటర్లలో సందడి చేసేందుకు రెడీ అయ్యింది. ప్రస్తుతం తెలుగు ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమాల్లో ఇది ఒకటి. డైరెక్టర్ క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహిస్తున్న ఈ క్రైమ్ అండ్ యాక్షన్ థ్రిల్లర్ మూవీలో అనుష్క ప్రధాన పాత్రలో నటిస్తుండగా.. విక్రమ్ ప్రభు, జగపతి బాబు కీలకపాత్రలు పోషిస్తున్నారు. నిజానికి ఈ సినిమా ఎప్పుడో విడుదల కావాల్సి ఉండగా.. పలు కారణాలతో వాయిదా పడుతూ వచ్చింది. లేడీ ఓరియెంటెడ్ డ్రామాగా వస్తున్న ఈ మూవీ ఇప్పుడు సెప్టెంబర్ 5న విడుదల కానుంది. తెలుగుతోపాటు తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషలలో ఈ చిత్రాన్ని రిలీజ్ చేయనున్నారు. ఇప్పటికే రిలీజ్ అయిన పోస్టర్స్, గ్లింప్స్ సినిమాపై హైప్ క్రియేట్ చేయగా.. తాజాగా విడుదలైన ట్రైలర్ మాములుగా లేదు. తాజాగా విడుదలైన ట్రైలర్ లో అడియన్స్ ఊహించినదానికంటే ఎక్కువగా వయొలెన్స్ కనిపిస్తుంది. అంతేకాకుండా చాలా కాలం తర్వాత అనుష్క గూస్ బంప్స్ యాక్టింగ్ తో మరోసారి ఇరగదీసింది. ఈ సినిమాలో కంటెంట్.. అందుకు తగిన ఎమోషన్స్, యాక్షన్ ఇలా అన్ని అంశాలను కలగలిపి అడియన్స్ ముందుకు తీసుకువస్తున్నట్లు తెలుస్తోంది. చాలా కాలంగా అనుష్క సినిమాల కోసం వెయిట్ చేస్తున్న అభిమానులకు ఘాటి సినిమాతో ఫుల్ మీల్స్ అందించబోతున్నారు. ఈ సినిమాను యూవీ క్రియేషన్స్ బ్యానర్ పై నిర్మిస్తున్నారు.

# 'డేవిడ్ రెడ్డి'గా మంచు మనోజ్.. తొలిసారి అలాంటి పాత్రలో..



వైవిధ్యమైన పాత్రలు పోషిస్తూ టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు మంచు మనోజ్. ఆయన ఇండస్ట్రీలోకి వచ్చి నేటితో 21 ఏళ్లు పూర్తయింది. ఈ సందర్భంగా కొత్త సినిమాను అనౌన్స్ చేశాడు. దీనికి 'డేవిడ్ రెడ్డి' అనే టైటిల్ పెట్టినట్లు ప్రకటిస్తూ.. పోస్టర్‌ని విడుదల చేశారు. ఈ హిస్టారికల్ యాక్షన్ సినిమాకు హనుమరెడ్డి యక్కంటి దర్శకత్వం వహిస్తున్నాడు. 1897 – 1922 మధ్య జరిగిన సంఘటనల ఆధారంగా రూపొందనుంది. బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా తిరుగుబాటు అంశాలతో ఉత్కంఠభరితమైన కథతో సినిమా తెరకెక్కుతున్నట్లు సమాచారం.ఈ చిత్రంలో మనోజ్ మంచు ఇంతకు ముందు ఎన్నడూ చూడని అవతారంలో కనిపించనున్నారు. బ్రిటిష్ పాలనను సవాలు చేయడానికి కుల అణచివేత నుంచి లేచిన ధైర్యవంతుడైన తిరుగుబాటు దారుడిగా కనిపించబోతున్నాడట. టైటిల్ పోస్టర్‌తోనే సినిమాపై హైప్ క్రియేట్ చేశారు. "మద్రాస్ ప్రెసిడెన్సీలో జన్మించాడు, ఢిల్లీలో పెరిగాడు. ఇప్పుడు బ్రిటిష్ సామ్రాజ్యాన్ని కదిలించాడు" అంటూ మేకర్స్ ఇచ్చిన రైటప్ సినిమాపై ఆసక్తి రేపుతోంది. ఈ చిత్రంతో పాటు 'మిరాయ్', వాట్ ది ఫిష్‌లోనూ మనోజ్ నటిస్తున్నారు.